పడమటి కనుమల్లో కుండపోత వర్షం

ఉడుపి: పశ్చిమ కనుమల్లో ఆదివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు భారీ వర్షం కురిసింది. ఆకాశానికి చిల్లులు పడినట్లు కుండపోత వర్షం కురవడంతో వాగులు, వంకల్లో ప్రవాహ తీవ్రత పెరిగింది. హెబ్రి తాలూకా ముద్రాడిలో వాగు వద్దకు వెళ్లిన చంద్రగౌడ్తి (85) అనే వృద్ధురాలు నీటిలో కొట్టుకుపోయింది. సోమవారం ఉదయం ఆమె మృతదేహాన్ని గుర్తించారు. హెబ్రిలో వర్షానికి రెండు కార్లు, రెండు బైకులు నీటిలో కొట్టుకుపోయాయి.

సతీశ్‌తో విజయేంద్ర చర్చలు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : శికారిపుర నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలని కోరుతూ ప్రజాపనుల శాఖ మంత్రి సతీశ్ జార్ఖిహోళితో భాజపా అధ్యక్షుడు విజయేంద్ర సోమవారం ప్రత్యేకంగా సమావేశమై ప్రతిపాదించారు. నియోజకవర్గం నుంచి వచ్చిన నాయకులతో శివానంద కూడలి సమీపంలోని సతీశ్ అధికారిక నివాసానికి వెళ్లారు. శికారిపుర సమీపంలోని కుట్రళ్లి వద్ద రాష్ట్ర రహదారిపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్‌గేటును తొలగించాలని


సతీశ్ జార్ఖిహోళికి వినతిపత్రం సమర్పిస్తున్న విజయేంద్ర, ఇతర నాయకులు

విజ్ఞప్తి చేశారు. అనంతరం తనను కలుసుకున్న విలేకరులతో విజయేంద్ర మాట్లాడారు. మంత్రితో తాము రాజకీయాలకు సంబంధించిన చర్చలు జరపలేదన్నారు. అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, నిధులు విడుదల చేయాలని మంత్రికి వినతిపత్రాన్ని అందించేందుకు మాత్రమే కలిశామని వివరించారు. ముడా అక్రమాలకు సంబంధించి సిద్ధరామయ్య ఏ సమయంలోనైనా పదవికి రాజీనామా చేస్తారని జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి మార్పు నేపథ్యంలోనే పలువురు నేతలు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలుస్తున్నట్లు తెలిపారు.



చిక్కబళ్లాపురలో మార్గదర్శి చిట్‌ఫండ్ బ్రాంచీ ప్రారంభోత్సవం సందర్భంగా జ్యోతి వెలిగిస్తున్న ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శైలజాకిరణ్

మదుపరులకు మార్గదర్శనం!

ఈనాడు, బెంగళూరు : కన్నడనాట 24 సంవత్సరాల కిందట గనుల నగరి బళ్లారిలో ప్రారంభమైన 'మార్గదర్శి' త్వరలో అరుదైన మైలురాయిని అందుకోనుంది. కన్నడనాట చిట్‌ఫండ్ సంస్థలు ఎన్నున్నా రామోజీ సమూహ సంస్థలపై కన్నడిగులు విశ్వాసాన్ని చాటారు. ఈ 24 ఏళ్లలో అక్షరాలా 24 శాఖలను స్థాపించిన మార్గదర్శి నవంబరులో 25వ శాఖ వైపు అడుగులు వేస్తోంది. కెంగేరిలో 25వ శాఖ, జేపీ నగరలో 26, చిత్రదుర్గలో 27వ శాఖతో పాటు ఇదే ఏడాది తమిళనాడులోని హోసూరులోనూ మరో శాఖను స్థాపించేందుకు సన్నాహకాలు చేస్తున్నట్లు సంస్థ రాష్ట్ర సంచాలకులు పి.లక్ష్మణరావు 'ఈనాడు'కు వివరించారు. చిక్కబళ్లాపురలో సోమవారం 24వ శాఖ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సంస్థ ఎండీ శైలజాకిరణ్ ఇవే లక్ష్యాలతో ముందడుగు వేస్తున్నట్లు వివరించారు. సంస్థపై కర్ణాటక చందాదారులు పెంచుకున్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని ప్రకటించారు.

● బళ్లారిలో మొదలైన తొలి మార్గదర్శి శాఖ ఆ ఏడాది రూ.30 కోట్ల నుంచి రూ.40 కోట్ల వార్షిక వ్యాపారాన్ని నమోదు చేసింది. ఆ సమయంలో బళ్లారిలో వెయ్యి మందితో మొదలైన తొలి శాఖ ప్రస్తుతం రూ.25 వేల కోట్ల వ్యాపార గణాంకాలు నమోదు చేసింది. ప్రస్తుతం 50 వేల మంది కర్ణాటక చందాదారులుండగా వీరి సంఖ్యను లక్షకు చేర్చాలన్న సంకల్పంతో సంస్థ యాజమాన్యం, సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. కేవలం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సరిహద్దులే కాకుండా కరావళి, కిత్తూరు, కల్యాణ కర్ణాటక, మధ్య కర్ణాటకల్లోనూ మార్గదర్శి చందాదారుల విశ్వాసాన్ని గణనీయంగా చూరగొంటున్నట్లు లక్ష్మణరావు వివరించారు. ప్రస్తుతం అన్ని శాఖల్లో 700 మంది ప్రత్యక్ష, 250 మంది పరోక్ష ఉద్యోగులు ఈ సంస్థకు నిబద్ధతతో కూడిన సేవలను అందిస్తున్నారని తెలిపారు. స్థానికంగా ఉన్న చిట్ సంస్థలతో పోటీని ఎదుర్కొనేందుకు చందాదారులకు పారదర్శకమైన సేవలనే కొలమానంగా అందించాలని భావిస్తున్నట్లు సంస్థ జయనగర చీఫ్ మేనేజర్ శివకుమార్, బసవేశ్వనగర మేనేజర్ గోవిందరావు వెల్లడించారు.


బ్రాంచీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఉద్యోగులు, మదుపరులు, వినియోగదారులు

కుల సమీక్షకు మోక్షం

● నిపుణుల చర్చలే కీలకం
● కాంగ్రెస్‌లో భిన్న స్వరాలు

ఈనాడు, బెంగళూరు : కుల సమీక్ష.. నేడు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తి రేకెత్తిస్తున్న ప్రహసనం. కేవలం విపక్షాల్లోనే కాదు.. అధికార పక్షంలోనూ భిన్న స్వరానికి వేదికగా మారింది. కాంగ్రెస్‌లో తొలి శ్రేణి, రెండో శ్రేణి నేతలతో పాటు అధిష్ఠానంలోనూ ఒక్కొక్కరు ఒకలా స్పందిస్తూ ఈ సమీక్షపై ఉత్కంఠ నెలకొనేలా చేస్తున్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన రాజకీయ ప్రయాణంలో ఈ సమీక్షను తన బాధ్యతగా చేపట్టి ముందుకు సాగుతున్నారు. ఆయనకు వెనుకబడిన, దళిత సముదాయానికి చెందిన నేతల అండ ఉన్నా అధిష్ఠానం నుంచి మద్దతు అంతంత మాత్రమే. ఇందుకు కారణం ఈ సమీక్ష కేవలం రాష్ట్రానికి పరిమితమైనా, ప్రభావం మాత్రం జాతీయ స్థాయిలో ఉంటుంది.

18న నిర్ణయం..

రాష్ట్ర ప్రభుత్వం రానున్న గురువారం మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయనుంది. ఆ తర్వాతి సమావేశంలోనే కుల సమీక్షపై చర్చించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సోమవారం కాంగ్రెస్‌తో పాటు విపక్షాల నుంచి 30మందికిపైగా అహింద నేతలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కుల సమీక్ష (ఆర్థిక, సామాజిక సమీక్ష)ను తక్షణమే ఆమోదించాలని ముఖ్యమంత్రికి కొందరు మనవి చేశారు. వీరి మనవిని స్వీకరించిన ముఖ్యమంత్రి ఈనెల 18న ఈ సమీక్షపై చర్చించి నిర్ణయిస్తామన్నారు. ఈ సమీక్ష నివేదికను తాను పూర్తిగా పరిశీలించలేదు. ఈ సమీక్షపై మంత్రివర్గ సమావేశంలో సుదీర్ఘంగా చర్చిస్తానని ఆయన హామీనిచ్చారు. ఆ తర్వాతనే నిర్ణయిస్తానన్నారు. ఈ సమీక్ష కేవలం అహింద వర్గాల సంక్షేమానికి పరిమితం కాదు.. ఏడు కోట్ల కన్నడిగుల సమీక్షగా సిద్ధు అభివర్ణించారు. దేశంలోనే ఈ సమీక్ష చేపట్టిన తొలి రాష్ట్రం కర్ణాటక కాగా.. పదేళ్లుగా ఆమోదానికి నోచుకోలేదన్నారు. అధిష్ఠానం సమీక్షను ఆమోదించేందుకు సిద్ధంగానే ఉంది. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ ప్రకారం దేశవ్యాప్తంగా కుల సమీక్ష చేపట్టాలని ఇండియా కూటమి పార్టీలు కూడా ప్రకటించాయని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. తానొక్కడినే ఈ నిర్ణయం తీసుకోనన్నారు.


సిద్ధరామయ్య కొత్త ఎత్తుగడ

భిన్న స్వరాలివిగో..

ఈ నివేదికను ఆమోదించాలన్న ఆలోచన ప్రభుత్వానికి రాగానే కాంగ్రెస్ పార్టీలోనూ భిన్న స్వరం వినిపించింది. లింగాయత మహాసభ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నేత శ్యామనూరు శివశంకరప్ప ఈ నివేదికను తాము మాత్రమే కాదు ఒక్కలిగలు వ్యతిరేకిస్తున్నారని వివరించారు. ముందు పార్టీ నిర్ణయం ఏదో చూద్దామని, ఆ తర్వాత మా అభిప్రాయాలు వెల్లడిస్తామన్నారు. ఇదే సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి ముడా కేసు నుంచి ప్రజలను దారి మళ్లించేందుకే కుల సమీక్షను సర్కారు ముందుకు తెచ్చిందని ఆరోపించారు. కాంతరాజు పదేళ్ల కిందటే రూపొందించిన నివేదికను ఇన్నేళ్ల తర్వాత ఎందుకు చర్చకు తెచ్చారని ఆయన ప్రశ్నించారు. కనీసం ఎన్నికల ముందైనా ఈ నివేదికను ఆమోదించాల్సిందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ సర్కారుకే నివేదికపై నిబద్ధత లేదన్నారు. మరోవైపు కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బి.కె.హరిప్రసాద్ స్పందిస్తూ.. సర్కారు కూలిపోయినా సరే ఈ నివేదికను ఆమోదించాల్సిందేనని తేల్చి చెప్పారు. అహిందల మద్దతుతో సర్కారు రచించిన కాంగ్రెస్ వారి కోసమైనా ఈ సమీక్షను బహిర్గతం చేయాలన్నారు. మంత్రులు సతీశ్ జార్ఖిహోళి, డా.జి.పరమేశ్వర్‌లు ఈ సమీక్షపై చర్చించిన తర్వాత నిర్ణయిస్తామన్నారు. విపక్షాలు యథాప్రకారంగా ఏదైనా నివేదికపై సర్కారుకు వ్యతిరేకంగా గళమెత్తుతుంటాయి. ఈ సమీక్షను స్వీకరిస్తే ఎందుకు స్వీకరించారని, ఆక్షేపిస్తే ఎందుకు ఆక్షేపించారని ప్రశ్నిస్తుంటారు. విపక్షాలతో సంబంధం లేకుండా వెనుకబడిన వర్గాల కోసం ఈ సమీక్షపై కాంగ్రెస్ స్పష్టమైన, న్యాయసమ్మతమైన నిర్ణయం తీసుకుంటుందన్నారు.


శ్యామనూరు శివశంకరప్ప

ఖర్గే.. ఆచీతూచి

ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఈ నివేదికపై ఆచీతూచి స్పందించారు. కాంగ్రెస్‌కు కుల సమీక్షపై స్పష్టమైన లక్ష్యం ఉంది. ఎన్నికల సమయంలోనే ఇండియా కూటమి దేశవ్యాప్తంగా కుల సమీక్షకు సిద్ధమని హామీ ఇచ్చింది. ఈ సమీక్షపై చర్చ ఇప్పటిది కాదన్నారు. ఇదే సందర్భంగా రాష్ట్రంలో సమీక్షపై రాష్ట్ర నేతలే స్పందించాలన్నారు. రాష్ట్రంలో పదేళ్లుగా కుల సమీక్షపై కాంగ్రెస్‌కు ఓ స్పష్టత ఉందన్నారు. ఈ సమీక్షకు ఏదో ముహూర్తాలు పెట్టి ఆమోదించాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రివర్గం తుది నిర్ణయం తీసుకుంటుందన్నారు. కానీ మంత్రివర్గంలో కీలకమైన ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇటీవలి కాలంలో ఈ సమీక్షపై స్పందించకున్నా ఆయన సోదరుడు డీకే సురేశ్ కుల సమీక్షలో వైజ్ఞానికత ఉంటే మేము సహకరిస్తామనటం గమనార్హం.

మంతనాల మతలబేంటి?

బెంగళూరు (యశ్వంతపుర): కాంగ్రెస్ అధినేత మల్లికార్జున ఖర్గేతో పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ సోమవారం బెంగళూరులో నిర్వహించిన చర్చలు రాజకీయ ఆసక్తి పెంచాయి. ముఖ్యమంత్రి మార్పు అంశం తెరపైకి వచ్చిన క్రమంలో ఈ చర్చలకు ప్రాధాన్యమేర్పడింది. ప్రజాపనుల శాఖ మంత్రి సతీశ్ జార్ఖిహోళి ఇటీవల దిల్లీ వెళ్లి ఖర్గేతో చర్చించి వచ్చిన విషయం తెలిసిందే. ఆదివారం సాయంత్రమే ఖర్గే నగరానికి చేరుకున్నారు. ఆయన ఇంటికి సోమవారం డీకే చేరుకుని వివిధ అంశాలపై చర్చించారు. డిసెంబరులో బెళగావిలో నిర్వహించే ఏఐసీసీ ప్లీనరి సమావేశాలు, లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల పరాజయానికి దారి తీసిన కారణాలపై నివేదికలు సమర్పించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి మార్పు అంశంపై అనవసర ప్రకటనలను నేతలు మానుకోవాలని ఖర్గే ఇదే సందర్భంగా సూచించారనేది మరో సమాచారం.


మల్లికార్జున ఖర్గేతో చర్చిస్తున్న డీకే శివకుమార్

ముగ్గురిని బలిగొన్న బస్సు

బీదర్, న్యూస్‌టుడే : బీదర్ దేవవన పార్కు సమీపంలో సోమవారం సాయంత్రం సంభవించిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన జగన్నాథ్ (35), రేణుక (34), వినోద్ (14) అనే వారు మరణించారు. జగన్నాథ్, రేణుక దంపతులు. వినోద్ వారి కుమారుడు. బీదర్‌లో ఉంటూ వీరు వ్యవసాయం చేసుకుంటున్నారు. పొలం పనులు ముగించుకుని ముగ్గురూ ఒకే బైకులో ఇంటికి వెళుతుండగా.. హైదరాబాద్ నుంచి బీదర్‌కు వస్తున్న బస్సు ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. ప్రమాద తీవ్రతకు ముగ్గురూ అక్కడికక్కడే మరణించారు. బీదర్ నగర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.


చెరువులో దూకేసిన గృహిణి

కోలారు, న్యూస్‌టుడే : కట్నం కోసం భర్త సునీల్‌కుమార్, అతని కుటుంబ సభ్యుల వేధింపులు తాళలేక సౌమ్య (25) అనే గృహిణి బంగారపేట పరిధిలోని ఒక చెరువులోకి దూకి ఆదివారం రాత్రి బలవన్మరణానికి పాల్పడింది. కేజీఎఫ్ పరిధి కంగనల్లూరులోని మెట్టింటి నుంచి బంగారపేటలోని అమరావతి లేఅవుట్‌లోని పుట్టింటికి ఆదివారం వచ్చింది. ఆదివారం అర్ధరాత్రి దాటిన అనంతరం ఇల్లువిడిచి వెళ్లి చెరువులోకి దూకింది. సోమవారం ఉదయం ఆమె మృతదేహాన్ని నీటి నుంచి బయటకు తీశారు.

రాచనగరి.. విహారానికి అంబారీ!


వర్షం నీటిలో మైసూరు ప్యాలెస్ ప్రతిబింబం

మైసూరు, న్యూస్‌టుడే : విఖ్యాత దసరా ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో పర్యాటకులు తరలి వస్తున్నారు. రాచనగరిలోని ప్రతి వీధిలోనూ పండగ వాతావరణం కనిపిస్తోంది. వేడుకల్లో భాగంగా ప్యాలెస్ ఆవరణలో యోగాసనాలను వేసేందుకు నాలుగు వేల మంది ఔత్సాహికులు ముందుకు వచ్చారు. యోగాసనాలతో మానవహారం, ప్రజాస్వామ్యం కోసం యోగా.. పేరిట సోమవారం ఉదయం ఆరు గంటలకు ఓ కార్యక్రమం ప్రారంభమైంది. యోగా అధికారేతర ఉప సమితి అధ్యక్షుడు ఎం.మహేశ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. యోగా గుచ్ఛ ప్రదర్శన, నృత్యం అందరినీ ఆకట్టుకున్నాయి. యువ దసరా కార్యక్రమంలో శ్రేయా ఘోషాల్ ఆదివారం రాత్రి ఇచ్చిన ప్రదర్శన యువతను ఆకట్టుకుంది. ఆమెతో పాటు వాసుకి వైభవ్, మాన్వితా హరీశ్ పాల్గొన్నారు. ఇళయరాజా, ఆయనతో వచ్చిన కళాకారుల బృందం కన్నడ పాటలతో ప్రేక్షకులను సోమవారం రాత్రి అలరించింది. ఇళయరాజా కన్నడలో మాట్లాడి కన్నడాభిమానుల ప్రశంసలు అందుకున్నారు. యువ దసరాను నిర్మాత అశ్విని పునీత్‌రాజ్‌కుమార్ ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఆ సమయంలో డ్రోన్లు, లేజర్ లైట్ల ప్రదర్శన అందరినీ ఔరా అనిపించింది. ఆకాశంలోకి డ్రోన్లు పంపించి వాటి వెలుగులో వివిధ ఆకారాలను సృష్టించారు. వాటిని ప్రేక్షకులు తమ చరవాణుల్లో బంధించుకున్నారు. చాముండేశ్వరి విద్యుత్తు సరఫరా కార్పొరేషన్, బ్యాట్ ల్యాబ్ డైనమిక్స్ సంస్థలు మొదటిసారిగా డ్రోన్ల ప్రదర్శనను మైసూరులో నిర్వహించాయి. మంత్రి మహదేవప్ప ఈ ఉత్సవాలను ప్రారంభించారు. ప్రదర్శనకు 1500కు పైగా డ్రోన్లను వినియోగించారు. వీటి ప్రదర్శనకు ముందే గాయకుడు రాజేశ్ కృష్ణన్, ఇతర కళాకారుల కచేరికి ప్రేక్షకుల నుంచి చక్కని స్పందన లభించింది. సోమవారం ఈ డ్రోన్ల ప్రదర్శన కొనసాగింది. మరో సారి 11, 12వ తేదీల్లోనూ ఇలానే ఆకాశ అద్భుతాన్ని సృష్టిస్తామని సంబంధిత అధికారి మునిగోపాలరాజు తెలిపారు. మైసూరు శివారు ప్రాంతం ఉత్తనహళ్లి సమీపంలోని త్రిపుర సుందరి జ్వాలాముఖి దేవాలయం సమీప మైదానంలో శుక్రవారం వరకు యువ దసరా వేడుకలు కొనసాగనున్నాయి. జీకే మైదానంలో నిర్వహించిన మహిళా దసరాలో యువతులు, మహిళలు, రూపదర్శులు ఫ్యాషన్ షోలో పాల్గొన్నారు. ర్యాంపుపై క్యాట్ వాక్ చేసి ఆకట్టుకున్నారు. మహిళా కళాశాలలకు చెందిన విద్యార్థులు ఎక్కువమంది కదలివచ్చారు. ఆహార మేళాలో భాగంగా ఆదివాసీలు ఏర్పాటు చేసిన స్టాల్‌కు జనం పోటెత్తారు.


రాజమందిరం ముంగిట యోగా సాధనలో మమేకమైన ఔత్సాహికులు

ముమ్తాజ్ అలి నీటిపాలు

● 'ఫల్గుణి'లో మృతదేహం గుర్తింపు ● మరణంపై అనేకానేక సందేహాలు

మంగళూరు, న్యూస్‌టుడే : రేవునగరిలో ఆదివారం కనిపించకుండా పోయిన మాజీ ఎమ్మెల్యే మొయినుద్దీన్ బావా సోదరుడు ముమ్తాజ్ అలి (52) మృతదేహం కూళూరు సమీపంలోని ఫల్గుణి నదిలో సోమవారం వేకువజామున గుర్తించారు. సామాజిక కార్యకర్తగా, వ్యాపారిగా, మిస్బా విద్యాసంస్థల నిర్వాహక సమితి అధ్యక్షుడిగా ఆయనకు స్థానికంగా చక్కని పేరుంది. ఆయన విలాసవంతమైన కారు కూళూరు వంతెన వద్ద ఆదివారం కనిపించింది. కారుకు కుడివైపు భారీ వాహనం ఒకటి ఢీకొట్టినట్లు పోలీసులు గుర్తించారు. తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని కుటుంబ సభ్యులకు సమాచారం పంపించి ఇంటి నుంచి వెళ్లిపోవడంతో వారంతా భయపడిపోయారు. ఆదివారం వేకువజామున మూడు గంటలకు ఇల్లు వదిలిన ఆయన రెండు గంటల పాటు మంగళూరు నగర వీధుల్లో తిరిగారు. చివరిగా ఆయన తన కుమార్తెతో ఫోన్‌లో మాట్లాడారు. గజ ఈతగాళ్లు, అగ్నిమాపక దళం, జాతీయ, రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం సభ్యులు 22 గంటల కార్యాచరణ అనంతరం సోమవారం ఉదయం ఐదు గంటల సమయంలో ఆయన మృతదేహాన్ని వెలికితీశారు. రూ.50 లక్షల నగదు ఇవ్వాలని బెదిరించిన ఒక మహిళ, ఆయన నుంచి రూ.25 లక్షలు చెక్కు ద్వారాతీసుకుందని గుర్తించారు. తాము అడిగినపుడు నగదు ఇవ్వకపోతే మీకున్న వివాహేతర సంబంధాన్ని, దాని ఫొటోలను బయటపెడతామని బెదిరించిందన్న ఫిర్యాదులపై రెహమత్, అబ్దుల్ సత్తార్, శఫీ, ముస్తఫా, శోయబ్, సిరాజ్ అనే వ్యక్తులపై కావూరు ఠాణాలో ఫిర్యాదు నమోదైంది. పోలీసులు తక్షణమే కార్యాచరణ నిర్వహించి నిందితుల్లో ముగ్గురిని అదుపులోనికి తీసుకుని విచారణ చేపట్టారని నగర పోలీసు కమిషన్ అనుపమ్ అగర్వాల్ తెలిపారు.


ముమ్తాజ్ అలి

శివమూర్తిస్వామికి ఊరట

చిత్రదుర్గం, న్యూస్‌టుడే : బాలికలపై లైంగిక దాడుల ఆరోపణలకు గురై, రెండు ప్రత్యేక పోక్సో కేసుల్లో కటకటాలపాలైన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు డాక్టర్ శివమూర్తి స్వామి 26 నెలల అనంతరం కారాగారం నుంచి వెలుపలికి రావడానికి బెయిల్ లభించింది. చిత్రదుర్గం జిల్లా రెండో అదనపు సెషన్స్ కోర్టు షరతులతో కూడిన జామీను సోమవారం మంజూరు చేయడం ప్రస్తావనార్హం. కేసుల వివరాలు.. ఇద్దరు బాలికలపై ఆయన లైంగిక దాడికి దిగారనేది అభియోగం. 2022- ఆగస్టు 26న మైసూరు నజరాబాదు పోలీసు ఠాణా పోక్సో కేసు నమోదు చేసిన ఐదు రోజులకు ఆయనను చిత్రదుర్గం రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. రాష్ట్ర హైకోర్టు 2024 ఏప్రిల్‌లో షరతులతో జామీను మంజూరు చేసినా.. సుప్రీంకోర్టు స్పందనతో ఆయన మరోసారి కటకటాల వెనక్కి వెళ్లక తప్పలేదు. కేసు విచారణ ప్రారంభమైన క్రమంలో కోర్టు కొన్ని నిబంధనలతో సోమవారం మరోసారి జామీను అవకాశం కల్పించింది. ప్రముఖ మఠం బాధ్యుడు, ఆధ్యాత్మికవేత్త డాక్టర్ బసవప్రభు స్వామి తదితరులు శివమూర్తికి స్వాగతం పలికారు.


కారాగారం నుంచి వెలుపలికి వస్తున్న డాక్టర్ శివమూర్తిస్వామి

ముంపు ముప్పు వదిలేదెలా?


కేంద్రీయవిహార్ ముంగిట నిలిచిపోయిన నీటిలోనే బాలలతో కలసి వెళుతున్న మహిళ (పాతచిత్రం)

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : యలహంక అంతర్జాతీయ విమానాశ్రయం రహదారి పక్కనే విస్తరించింది అత్యంత విలాసవంత నివాస ప్రాంతం.. కేంద్రీయ విహార్! బహుళ అంతస్తుల ఈ విభాగాన్ని తరచుగా వెన్నాడే వానదేవుడు.. ఎప్పుడు విరుచుకుపడతాడో తెలియని పరిస్థితి. వాననీటిని బయటకు పంపే దారులేవీ ఇక్కడ లేకుండా మూసుకుపోవడంతో నివాసాలు కొనుగోలు చేసిన వారి గోడు వర్ణనాతీతం. రాత్రి వర్షం కురిసిందంటే.. పగలు మడుగు నీటిలో నడచి వెళ్లి పనులు చేసుకోవాల్సిందే. నగరంలోనే అత్యంత ఖరీదైన నివాస ప్రాంతమన్న పేరేగానీ. . ఇప్పుడు ఇక్కడ నివాసాలు తేలియాడే పడవల్లా కానవస్తుంటాయి. ముంపు పాలయ్యే ప్రతిసారీ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు వచ్చి 'ఇలాంటి పరిస్థితి భవిష్యత్తులో రాకుండా చూస్తాం' అంటూ ప్రకటించేసి వెళ్లిపోతుంటారు. ఇక్కడ సహాయక చర్యలకు నిధుల కొరత ఎదురవుతోంది. పదేళ్లలో నాలుగుసార్లు ఈ వాడను వాన ముంచేసింది. ముంపుపాలు కాకుండా శాశ్వత చర్యలు చేపట్టలేక పోతున్నారు. 2021 నవంబరు 22న కురిసిన వర్షానికి నివాసాల్లో మూడు అడుగుల లోతు నీరు నిలిచిపోయింది. నాలుగు రోజులపాటు ప్రజలు నరకయాతన పడ్డారు. ఇల్లు ఖాళీ చేసి హోటళ్లలో అద్దెకు గదులు తీసుకున్నారు. అప్పటి ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మై కేంద్రీయ విహార్‌ను పరిశీలించి 'శాశ్వత సహాయక చర్యలు తీసుకుంటాం' అని హామీనిచ్చారు. తాజాగా ఐదో తేదీ రాత్రి కురిసిన వర్షానికి మరోసారి కాలనీ మునిగింది. యలహంక చెరువు నుంచి దిగువకు ప్రవహించే కాలువ కేంద్రీయవిహార్‌ను వణికిస్తోంది. దాని దెబ్బకు తొలిగా ముంపు పాలయ్యే ఈ వాడను గట్టెక్కించే చర్యలకు నగర ఇన్‌ఛార్జి మంత్రి- ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇచ్చిన హామీలూ గాలి బుడగల్లానే మిగిలాయి.


మొన్నటికిమొన్న స్తంభించిన వాన నీటిని బయటకు పంపే దారే కానరాదాయె..

కేకు తిని.. బాలుడి మృతి

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : కన్నడిగుల రాజధాని నగరం.. బెంగళూరు కేపీ అగ్రహార ఠాణా పరిధి భువనేశ్వరి నగరలో కేకు తిని ధీరజ్ (5) అనే బాలుడు సోమవారం మరణించాడు. అతని తల్లిదండ్రులు బాలరాజ్, నాగలక్ష్మి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. బాలరాజు స్విగ్గిలో డెలవరీ బాయ్. కుమారుని కోసం కేకును కొనుగోలు చేసుకుని వచ్చారు. భార్య, కుమారునితో కలిసి కేకు తిని అస్వస్థతకు గురయ్యారు. ముగ్గురినీ చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ బాలుడు సోమవారం మరణించాడు. దంపతులకు మెరుగైన చికిత్స అందించేందుకు కిమ్స్‌కు తరలించారు.

రౌడీషీటరుపై కాల్పులు

శివమొగ్గ, న్యూస్‌టుడే : ప్రత్యర్థిని హత్య చేసి పరారీలో ఉన్న రౌడీషీటరు హబీబ్ వుల్లాపై పోలీసులు కాల్పులు జరిపి సోమవారం అరెస్టు చేశారు. శివమొగ్గ గరుడ లేఅవుట్‌లో తలదాచుకున్న నిందితుడ్ని అరెస్టు చేసేందుకు వెళ్లిన సమయంలో జయప్ప అనే కానిస్టేబుల్‌పై బాకుతో దాడి చేసి పరారయ్యేందుకు ప్రయత్నించాడు. తుంగానగర ఇన్‌స్పెక్టర్ కేటీ గురురాజ్ అతని కాల్లోకి తూటా కాల్చి అరెస్టు చేశారు. జయప్ప, హబీబ్‌వుల్లాను చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. వారిద్దరికీ ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.

హుబ్బళ్లిలోనూ..

హుబ్బళ్లి: దారి దోపిడీలకు పాల్పడి తప్పించుకుని తిరుగుతున్న హుబ్బళ్లి పాత రౌడీ మహేశ్ కాళెపై పోలీసులు కాల్పులు జరిపి అరెస్టు చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

రాచనగరి గుమ్మాలకు

వనవాటిక సిరులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: పర్యాటకరంగానికి పేరొందిన మైసూరులో మరో విహార కేంద్రం అందంగా రూపుదిద్దుకుంది. గులాబీ మొక్కలు, ఏపుగా పెరిగిన వెదురు పొదలు, విభిన్న గుణాల మొక్కలు, పండ్ల చెట్లతో లింగాంబుధి ఉద్యానవనం మెరిసిపోతోంది.. విహారానికి వచ్చిన వారిని మురిపిస్తోంది. దసరా వేళ ఈ వనవాటికను మరింతగా తీర్చిదిద్ది, పర్యాటకుల కోసం ఉద్యానవన శాఖ సిద్ధం చేసింది. దసరా ఉత్సవాలు తిలకించేందుకు వచ్చే వారు మైసూరు మృగాలయాన్ని సందర్శిస్తుంటారు. వనిలో పనిగా అక్కడికి చేరువలోని లింగాంబుధి ఉద్యానవనంలో విహరించడం ఓ మధురానుభూతికి తార్కాణం. బెంగళూరు లాల్‌బాగ్ తరహాలో విభిన్న వృక్షరాజి ఇక్కడ ఉంది. పర్యావరణ ప్రేమికులు, మొక్కల పరిశోధకులు, వృక్షశాస్త్ర అభ్యసించే విద్యార్థులు ఈ కేంద్రాన్ని తరచూగా సందర్శిస్తారు. వివిధ ఆకారాల్లో కత్తిరించిన మొక్కలు ఆకట్టుకుంటున్నాయి. అరుదైన 350 అపూర్వమైన మొక్కలను ఇక్కడే పెంచుతున్నారు.

✦ మహారాణి కృష్ణవిలాస్ లింగరాజమ్మణ్ణి జ్ఞాపకార్థం ముమ్మడి కృష్ణరాజ ఒడెయర్ 1828లో 250 ఎకరాల్లో చెరువు, వంద ఎకరాల్లో ఉద్యానవనాన్ని అభివృద్ధి చేశారు. అందులో కొంత భాగాన్ని ఉద్యానవనాల శాఖ అరుదైన మొక్కలకు ప్రత్యేకించి.. విస్తరించింది. దాల్చిన చెక్క, అంజూర, అర్జున్, ఎర్రచందనం, టేకు, శ్రీగంధం, బుద్ధ వెదురు, జపాన్ వెదురు, నల్ల వెదురు తదితర 15 రకాల మొక్కలతో పాటు 13 రకాల గులాబీలు ఈ వనంలో మాత్రమే చూడొచ్చు. మైసూరు వీళ్యదెల, మల్లిగె, అత్తిమర, బీట్, కృష్ణ అంజూర, మైసూరు అంజూర, నల్లేరు వంటి రకాలు.. ప్రత్యేకతలు ఇక్కడ తెలుసుకోవచ్చని ఉద్యానవనాల శాఖ అధికారులు తెలిపారు.



మైసూరు నగర వాకిట ఆకట్టుకునే లింగాంబుధి ఉద్యానవనం



మొక్కలకు నీరు పడుతున్న కార్మికురాలు



ఉద్యానవనంలో బొమ్మల ఆకారంలో మొక్కలు

గాడిద పాల వంచన కేసులో ముగ్గురి అరెస్టు



నిందితులు నూతలపాటి మురళి, కావలపల్లి ఉమాశంకర్ రెడ్డి, సయ్యద్ మహ్మద్ గౌస్

హొసపేటె, న్యూస్‌టుడే: విజయనగర జిల్లా హొసపేటెలో జెన్నీమిల్క్ పేరిట గాడిదలు, వాటి పాల విక్రయ కంపెనీ కార్యాలయం ప్రారంభించి రైతులను వంచించిన కేసులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు నిందితులను సోమవారం హొసపేటె పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల్లో నూతలపాటి మురళి(43), కావలపల్లి ఉమాశంకర్(33), సయ్యద్ మహ్మద్ గౌస్(27) ఉన్నారు. విజయనగర ఎస్పీ బి.ఎల్.శ్రీహరిబాబు తెలిపిన ప్రకారం కేసు వివరాలు.. కంపెనీ ఎండీగా పరిచయం చేసుకున్న మొదటి నిందితుడు, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వేదాయపాళ్యం, కేశవులునగర్‌కు చెందిన నూతలపాటి మురళి, అన్నమయ్య జిల్లా గాలివీడుకు చెందిన కావలపల్లి ఉమా శంకర్ రెడ్డి (మేనేజర్), కడప జిల్లా పోరుమామిళ్ల మండలానికి చెందిన సయ్యద్ మహ్మద్ గౌస్ (సూపర్‌వైజర్)లతో కలిసి మే నెలలో హొసపేటె బస్‌డిపో మార్గంలో జెన్నీమిల్క్ అనే కంపెనీ కార్యాలయాన్ని ప్రారంభించి, కొంత మంది సిబ్బందిని నియమించారు. రూ.3 లక్షలు ఇస్తే మూడు గాడిదలు (ఒక యూనిట్) ఇస్తాం, వాటి పాలను లీటరుకు రూ.2350కి కొనుగోలు చేస్తామని పెద్దఎత్తున ప్రచారం చేపట్టారు. గత నెల 17 వరకు సుమారు 318 మంది రైతులు 484 యూనిట్లు కొనుగోలు చేశారు. కంపెనీ సిబ్బంది రైతుల నుంచి గాడిద కొనుగోలుకు సుమారు రూ.10కోట్లదాకా డిపాజిట్లు తీసుకున్నారు. స్థానికుల నుంచి ఫిర్యాదు అందడంతో గత నెల 18న నగరసభ అధికారులు కంపెనీ కార్యాలయంపై దాడులు చేయగా, ఎలాంటి అనుమతి లేదని తేలడంతో జప్తు చేశారు. బాధిత రైతుల నుంచి ఫిర్యాదు అందుకున్న పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి, మూడు బృందాలుగా ఏర్పడి పరారీలో ఉన్న నిందితుల కోసం గాలించారు. కులు, మనాలి, ఆంధ్ర, తెలంగాణ, కేరళ ఇలా పలు చోట్ల తలదాచుకున్న నిందితులు చివరికి దొరికారు. ఆంధ్ర, తెలంగాణలోనూ వీరు వంచనలకు పాల్పడినట్లు సమాచారం ఉంది, దర్యాప్తు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో మరికొంత మంది ప్రమేయం ఉంది. త్వరలో వారినీ అరెస్టు చేస్తామని తెలిపారు. కేసు ఛేదించిన ఇన్‌స్పెక్టర్లు లఖన్ మసగుప్పి, అశ్వత్థనారాయణ, ఎస్సై రాజశేఖర్, సిబ్బంది రాఘవేంద్ర, జావెద్ అశ్రఫ్, లింగరాజ్, సిద్ధప్ప, శ్రీరామరెడ్డి, పరశునాయక్, కొట్రేశ్, పక్కీరప్ప, మలకాజప్ప, శివకుమార్, కొట్రమ్మను ఎస్పీ అభినందించారు.

కాలంతో పరుగులు తీస్తేనే విజయం సాధ్యం

బళ్లారి, న్యూస్‌టుడే: అభ్యర్థులు ఉన్నత ఉద్యోగాలను సాధించడానికి ప్రణాళికాబద్ధంగా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని జిల్లా పాలనాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్ర సూచించారు. జిల్లా యంత్రాంగం, పంచాయతీ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కన్నడ సాంస్కృతిక శాఖ భవనంలో కేఏఎస్ శిక్షణ తరగతులను జిల్లా పాలనాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్ర జడ్పీ సీఈవో రాహుల్ శరణప్ప సంకనూర ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ నేడు ప్రతి ఉద్యోగంలో పోటీ పెరిగింది. కాలంతో పాటు అభ్యర్థులు పరుగులు తీయాలి. అన్ని రంగాల్లో పోటీతత్వాన్ని పెంచుకోవాలి. ఏ పుస్తకాలు చదవాలి అనే విషయాలు తెలుసుకోవాలన్నారు. ప్రతి అపజయం వెనుక విజయం ఉంటుంది. అపజయం వచ్చిన తర్వాత నిరుత్సాహం చెందకుండా రెట్టింపు ఉత్సాహంతో ముందుకు వెళ్లాలన్నారు. పట్టణ, గ్రామీణ విద్యార్థులకు ఆసక్తిగల వారి కోసం జిల్లా విభాగం నుంచి ఉచిత శిక్షణ ప్రారంభించినట్లు తెలిపారు. ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేసినట్లు వివరించారు. జిల్లా పంచాయతీ సీఈవో రాహుల్ శరణప్ప సంకనూర మాట్లాడుతూ కేఏఎస్ శిక్షణకు మొత్తం 192 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. నిత్యం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. అధికారులు బి.నాగరాజు, ప్రాజేక్, ఏఎస్పీ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.



శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న అభ్యర్థులు, చిత్రంలో జడ్పీ సీఈవో, ఏఎస్పీ తదితరులు

ఈతలో సత్తా చాటిన రజనీ లక్క

☛ ఆరు బంగారు, ఒక రజత పతకం సాధన

బళ్లారి, న్యూస్‌టుడే: 25వ రాష్ట్ర మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్-2024 పోటీల్లో బళ్లారికి చెందిన రజనీ లక్క విజేతగా నిలిచి ఆరు బంగారు, ఒక రజత పతకం సాధించారు. రాష్ట్ర మాస్టర్స్ స్విమ్మింగ్ పోటీలు బెంగళూరులో ఈ నెల 5 నుంచి రెండు రోజుల పాటు కొనసాగిన ఈత పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి పోటీదారులు పాల్గొన్నారు. బళ్లారి జిల్లా నుంచి రజనీ లక్క ప్రాతినిధ్యం వహించారు. ఈత పోటీల్లో 100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్, 200 మీటర్ల ఐఎం, 50 మీటర్ల ఫ్రీస్టైల్, 50 మీటర్ల బటర్ ఫ్లై, 4x50 మీటర్ల రిలే విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన బంగారు పతకాలు సాధించారు. ఒక రజత పతకం సాధించారు. రజనీ లక్క నేటి వరకు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో 100కుపైగా పతకాలు సాధించారు. నవంబరు 10 నుంచి మూడు రోజుల పాటు భోపాల్ జరిగే జాతీయ స్థాయి ఈత పోటీలకు ఎంపికయ్యారు. మాస్టర్స్ స్విమ్మింగ్ పోటీల్లో రాణించిన రజనీ లక్కను పలువురు అభినందించారు.



ఈత పోటీల్లో విజేతగా నిలిచిన రజనీ లక్కకు పతకం అందజేస్తున్న దృశ్యం



తోటి క్రీడాకారులతో రజనీ లక్క

దర్శన్‌ను కలిసిన సతీమణి, స్నేహితులు

బళ్లారి, న్యూస్‌టుడే: రేణుకా స్వామి హత్య కేసులో బళ్లారి కేంద్ర కారాగారంలో ఉన్న నిందితుడు, నటుడు దర్శన్‌ను ఆయన భార్య విజయలక్ష్మితో పాటు స్నేహితులు సోమవారం మధ్యాహ్నం కలిశారు. ఆయన 45 రోజులుగా కారాగారంలోని ప్రత్యేక భద్రత బ్యారెక్‌లో ఉన్నాడు. మధ్యాహ్నం 12 గంటలకు భార్య విజయలక్ష్మితో పాటు స్నేహితులు అనుషా శెట్టి, గ్రేస్ మెర్సీ జైలుకు వచ్చారు. అంతకు ముందు ప్రశాంత్‌నాయుడు జైలు వద్దకు వచ్చి ఆధార్‌కార్డులను చూపించి రికార్డ్‌లో నమోదు చేయించారు. సతీమణి విజయలక్ష్మి రెండు సంచుల్లో బేకరీ పదార్థాలు, పండ్లు, దుస్తులను తీసుకొచ్చారు. వాటిని జైలు సిబ్బంది పరిశీలించి ప్రత్యేక సందర్శకుల గదిలోకి అనుమతించారు. ప్రత్యేక బ్యారెక్‌లో ఉన్న దర్శన్‌ను భద్రత మధ్య సందర్శకుల గదికి తీసుకొచ్చారు. సుమారు 30 నిమిషాలపాటు సతీమణి, వచ్చిన స్నేహితులతో దర్శన్ మాట్లాడారు. ఈ నెల 9న బెయిల్‌పై విచారణ విషయాన్ని మాట్లాడినట్లు తెలిసింది. విజయలక్ష్మి విలేకరులతో మాట్లాడటానికి నిరాకరించారు.



భర్తను కలవడానికి వెళ్తున్న సతీమణి విజయలక్ష్మి, స్నేహితులు

నకిలీ పసిడి..చేసేది దోపిడీ

ఎదులాపురం, న్యూస్‌టుడే: అసలైన బంగారంలా నమ్మించి నకిలీ బంగారాన్ని అంటగట్టి మోసం చేసే ముఠాలోని ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలంగాణ రాష్ట్రం ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి తెలిపారు. వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో సీఐ సునీల్‌కుమార్‌తో కలిసి ఆయన సోమవారం మాట్లాడుతూ అనంతపురం జిల్లా తనకల్లు మండలం కూడేరు గ్రామానికి చెందిన ఇ.నాగరాజు, కర్నూలుకు చెందిన దేవర తిమ్మరాజు, ఇ.సుధాకర్, గోపాల్, కారు డ్రైవర్ ప్రవీణ్ (బళ్లారి - కర్ణాటక)కు చెందిన అయిదుగురు ముఠాగా ఏర్పడి వ్యాపారులకు నకిలీ బంగారం చూపి అసలైనదిగా నమ్మించి మోసం చేస్తుంటారని పేర్కొన్నారు. ఆదివారం ఆదిలాబాద్‌లోని రాధాకృష్ణ లాడ్జిలోకి ఇ.నాగరాజు, దేవర తిమ్మరాజు వెళ్లి అక్కడ ఉన్న రిసెప్షనిస్ట్‌తో తమకు గది కావాలని చెప్పి పైనున్న గదిలోకి అతడిని తీసుకెళ్లారు. వెంటనే రెండో బ్యాచ్‌లోని ఇద్దరు కౌంటర్ వద్దకు చేరుకొని నగదు చోరీ చేసేందుకు ప్రయత్నించగా అది తెరుచుకోలేదు. దీంతో అక్కడున్న సందర్శకుల పుస్తకాలు తస్కరించి తీసుకెళ్లారు. అనంతరం మొదటి బ్యాచ్ వారు తమకు గది నచ్చలేదని వెళ్లిపోయారు. రిసెప్షనిస్ట్ కౌంటర్ వద్దకు వచ్చి చూడగా పుస్తకాలు కనబడకపోవటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు సోమవారం ఇ.నాగరాజు, దేవర తిమ్మరాజును పట్టుకుని అరెస్టు చేశారు. మరో ముగ్గురు పరారయ్యారు. ఆ ముఠా లాడ్జిల్లో ఇలా సందర్శకుల పుస్తకాలు చోరీ చేసి అందులో ఉండే చరవాణి నెంబర్లకు ఫోన్లు చేసి తమకు తవ్వకాల్లో బంగారం దొరికిందని చెప్పి నమ్మించి నకిలీ బంగారం అంటగడుతుంటారని డీఎస్పీ పేర్కొన్నారు. నిందితుల్లో నాగరాజు ఇది వరకే మూడు కిలోల నకిలీ బంగారం విక్రయించి ఓ వ్యాపారి నుంచి రూ.5 లక్షలు కాజేసిన కేసులో మంథని పోలీసులు అరెస్టు చేశారన్నారు.




సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జీవన్‌రెడ్డి

సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు

కారటగి, న్యూస్‌టుడే: పురసభకు వివిధ పనుల కోసం వచ్చే ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పించుకోకుండా నిర్ణీత వ్యవధిలో వారి సమస్యను పరిష్కరించాలి. లేకపోతే సంబంధిత అధికారులపై కఠినచర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రి శివరాజ్ తంగడగి హెచ్చరించారు. కారటగి పురసభ కార్యాలయంలో సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు ప్రజలకు సరైన సమాచారం ఇవ్వాలి. మధ్యవర్తుల పనులు మాత్రం త్వరగా పూర్తవుతాయి. ఇక నుంచి ఇలాంటి పద్ధతికి స్వస్తి పలకాలన్నారు. నగరోత్థాన పథకం కింద చేపట్టిన పనులు నాసిరకంగా ఉన్నాయంటూ పలువురు సభ్యులు ఆరోపించారు. అలాంటి వాటిని గుర్తించి గుత్తేదార్లకు నోటీసులు ఇవ్వాలని పురసభ ముఖ్యాధికారి సురేశ్‌కు సూచించారు. కనకదాస కూడలిలో కనకదాస విగ్రహం ఏర్పాటు, పట్టణంలోని వివిధ రోడ్లకు మహనీయుల పేర్లు పెట్టాలనే విషయాలపై చర్చించారు. అధ్యక్షురాలు ఎ.రేఖ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ఉపాధ్యక్షురాలు దేవమ్మ, సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



పురసభ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శివరాజ్ తంగడగి



మంత్రి సోమణ్ణకు వినతిపత్రం సమర్పిస్తున్న కంప్లి తాలూకా రైల్వే క్రియా సమితి సభ్యులు

కంప్లి, న్యూస్‌టుడే: గంగావతి నుంచి కంప్లి మీదుగా దరోజీ వరకు నూతన రైల్వేలైను నిర్మాణానికి నిధులు కేటాయించాలని కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమణ్ణకు ఆదివారం రాత్రి సిరిగేరిలో కలిసి వినతిపత్రం సమర్పించామని రైల్వే క్రియా సమితి తాలూకా అధ్యక్షుడు హేమయ స్వామి తెలిపారు. కంప్లిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ రైల్వే లైను సర్వే ప్రక్రియ పూర్తయింది. 31.30 కిలోమీటర్ల పొడవు ఉన్న ఈ లైను ఏర్పాటుకు దాదాపు రూ.919.49 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేశారు. ఈ లైను ఏర్పాటు వల్ల ఇక్కడి ప్రజలు ఆంధ్ర, తమిళనాడు వెళ్లేందుకు అనుకూలం అవుతుంది. అందువల్ల లైను ఏర్పాటుకు నిధులు కేటాయించాలని మంత్రిని కోరామన్నారు. రైల్వే క్రియా సమితి సభ్యులు హాదిమని కాళింగవర్ధన, అయ్యోది వెంకటేశ్, బంగి దొడ్డ మంజునాథ పాల్గొన్నారు.

రైల్వే మార్గ నిర్మాణానికి నిధులు కేటాయించరూ

నాలుగు రాష్ట్రాలను కలిపే సికింద్రాబాద్-వాస్కో రైలు


హొసపేటె, న్యూస్‌టుడే: సికింద్రాబాద్-వాస్కోడిగామ (గోవా)ల నడుమ ఆదివారం నుంచి ప్రారంభమైన రైలు తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక, గోవా రాష్ట్రాలను కలపనుంది. ఈ రైలు ప్రారంభంతో బళ్లారి, విజయనగర, కొప్పళ జిల్లాల రైలు ప్రయాణికులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 10.50 గంటలకు సికింద్రాబాద్ నుంచి ప్రారంభమయ్యే ఈ రైలు (సంఖ్య:17039) కాచిగూడ, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల్, కర్నూలు సిటీ ద్వారా సాయంత్రం 4.50 గంటలకు గుంతకల్లు చేరుకుంటుంది. 6.35 గంటలకు బళ్లారి, రాత్రి 7.50 గంటలకు హొసపేటె చేరుకుని, 10.50 గంటలకు హుబ్బళ్లి, తెల్లవారుజాము 5.45 గంటలకు వాస్కోడిగామ చేరుకుంటుంది. ఉదయం 6.20 గంటలకు వాస్కోడిగామ నుంచి బయల్దేరే రైలు (సంఖ్య: 17040) వ్యతిరేక మార్గాల్లో ప్రయాణించి మధ్యాహ్నం 2.20 గంటలకు హుబ్బళ్లి, సాయంత్రం 5 గంటలకు హొసపేటె, రాత్రి 7.10గంటలకు బళ్లారి, 8.40 గంటలకు గుంతకల్లు చేరుకుని మరుసటి రోజు ఉదయం 6.20 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.

బళ్లారి నుంచి వందేభారత్ రైలు నడపాలి

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి రైల్వే స్టేషన్ మీదుగా మరిన్ని రైళ్లు పెంచాలని రైల్వే క్రియాసమితి ఆధ్వర్యంలో రైల్వే సహాయ మంత్రి వి.సోమణ్ణకు వినతిపత్రం అందజేశారు. ఆదివారం బళ్లారి నగరానికి విచ్చేసిన మంత్రి వి.సోమణ్ణతో సమితి రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్వరస్వామి మాట్లాడారు. బళ్లారి మీదుగా, బెంగళూరుకు నిత్యం ఉదయం వందేభారత్ రైలు లేదా ఇంటర్ సిటీ రైలును నడిచేలా చూడాలని కోరారు. బెళగావి, భద్రాచలం, శివమొగ్గ, చెన్నైలకు కొత్త రైలును ప్రారంభించాలి. కరోనా సమయంలో నిలిచి పోయిన రైళ్లను పునః ప్రారంభించాలన్నారు. మంత్రి వి.సోమణ్ణ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.



మంత్రి వి.సోమణ్ణకు వినతిపత్రం అందజేస్తున్న రైల్వే క్రియా సమితి రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్వరస్వామి తదితరులు



ఐదవ రోజు శ్రీ లలితా పరమేశ్వరి దేవి కృష్ణా నగర్ క్యాంపు

బళ్లారి : కృష్ణానగర్ క్యాంపులో దుర్గమ్మ దేవస్థానంలో లలితదేవి అలంకరణలో అమ్మవారు



బళ్లారి : సీతారామ ఆశ్రమంలో గాయత్రి దేవిగా అమ్మవారు



బళ్లారి :రేణుక ఎల్లమ్మ దేవి



బళ్లారి : నగరేశ్వర దేవస్థానంలో అమ్మవారు



సంతోషిమాతకు సిద్ధిదాత్రి అలంకరణ



పెద్దమ్మతల్లికి పండ్లతో ముస్తాబు



అన్నపూర్ణగా పార్వతిదేవి



శ్రీచండీదేవి అలంకరణలో అమ్మవారు



శ్రీరామనగర్: ప్రత్యేక అలంకరణలో కనకదుర్గాదేవి



భగవతి బగళాంబికాదేవిగా అమ్మవారు

స్కందమాత..నమోనమః



హొసపేటె: ధనలక్ష్మీగా కంప్లి మార్గంలో ఉన్న వాసవీ అమ్మవారు



సింధనూరు వెంకటేశ్వర పైక్యాంపులో అమ్మవారికి కరెన్సీ నోట్ల మాలలతో అలంకారం

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదోరోజు అమ్మవారిని స్కరందమాతగా అలంకరించి పూజలు చేశారు. కనకదుర్గమ్మను ప్రత్యేకంగా అలంకరించారు. పెద్దమ్మ తల్లికి పండ్లతో, సంతోషిమాతకు సిద్ధిదాత్రి, ఏళుమక్కళతాయి, విద్యానగర్ దుర్గమ్మ, వాసవీమాతకు స్కందమాతగా అలంకరించారు. చిన్న దుర్గమ్మ ఆలయంలో వందలాది మంది మహిళలకు ఒడిబియ్యం పోశారు. లక్షకుంకుమార్చన నిర్వహించారు.

పటేల్‌నగర్ దుర్గా ఆలయంలో హగరిబొమ్మనహళ్లి శాసనసభ్యుడు నేమిరాజ్‌నాయక్ పూజలో పాల్గొన్నారు.

హొసపేటె: నవరాత్రి పర్వదినాల్ని పురస్కరించుకుని ఐదోరోజు దుర్గాదేవి అమ్మవారు భక్తులకు పలు రూపాల్లో దర్శనం ఇచ్చారు. స్కంద మాతగా పూజలందుకునే దుర్గాదేవిని సోమవారం పట్టణంలో పలు రూపాల్లో ప్రతిష్ఠించి ప్రత్యేకంగా పూజించారు. పట్టణంలోని కంప్లి మార్గంలో ఉన్న వాసవీ అమ్మవారు ధనలక్ష్మీ రూపంలో భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు. నోట్లతో కన్యకాపరమేశ్వరిని నిర్వాహకులు ప్రత్యేకంగా అలంకరించారు. సండూరు మార్గంలో ఒకే ఆలయంలో నెలకొన్న గాళెమ్మ, శంక్రమ్మల మూలవిరాట్‌ను వెండితొడుగుతో అలంకరించి పూజించారు.



కంప్లి: పేటె బసవేశ్వర ఆలయంలో ధర్మస్థల మంజునాథ స్వామి విగ్రహం



సింధనూరు: సింధనూరు శివారున గల వెంకటేశ్వర పైక్యాంపు వాసవీమాత ఆలయంలో అమ్మవారిని ధనలక్ష్మిగా అలంకరించారు. కొత్త కరెన్సీ నోట్లను మాలలుగా చేసి అమ్మవారి మెళ్లో ధరించారు. వెంకటగిరిక్యాంపులోని సిద్ధాశ్రమంలోని గాయత్రీ దేవిని స్కంద మాతగా అలంకరించారు.

సిరుగుప్ప: శరన్నవరాత్రులు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. సోమవారం ఆలయాల్లో వివిధ రూపాల్లో అలంకరించి పూజలు నిర్వహించారు.

దేవిక్యాంపు (కారటగి): దేవిక్యాంపు రత్నగిరిపై అయిదో రోజు సోమవారం శ్రీదేవి అమ్మవారు మహాచండీ దేవిగా దర్శన మిచ్చారు.

సింధనూరు గాంధీనగర్ శివ పంచాయతన క్షేత్రంలో లలితా త్రిపుర సుందరి



సింధనూరు గాంధీనగర్ శివ పంచాయతన క్షేత్రంలో లలితా త్రిపుర సుందరి



చిన్నదుర్గమ్మ ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు



సిరుగుప్ప చాముండేశ్వరి దేవి అలంకరణలో తాయమ్మదేవి



సిరుగుప్ప అన్నపూర్ణేశ్వరి దేవి అలంకరణలో శ్రీనగర్‌క్యాంపులో



కారటగి: దవిక్యాంపు రత్నగిరిపై మహాచండీ దేవిగా శ్రీదేవి

(c) eenadu

బళ్ళారి

•బళ్ళారి •రాయచూరు

నిరవధిక సత్యాగ్రహం


సత్యాగ్రహంలో పాల్గొన్న గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది, జీపీ సభ్యులు

బళ్ళారి, న్యూస్‌టుడే: గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, సిబ్బంది సంఘాల, గ్రామ పంచాయతీ సభ్యుల ఒక్కూట జిల్లా సమితి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పంచాయతీ కార్యాలయం ఎదుట నిరవధిక సత్యాగ్రహం ప్రారంభించారు. జిల్లా అధ్యక్షులు వెంకప్ప, ప్రముఖులు నాగరాజ గౌడ, రాజశేఖరగౌడ, ఉద్ధనగౌడ, దాదా సాహెబ్ తదితరులు ఆందోళనలో పాల్గొన్నారు.

జిల్లా వాణిజ్య, పరిశ్రమల సంస్థ అధ్యక్షుడికి సన్మానం

బళ్ళారి: బళ్ళారి జిల్లా వాణిజ్య, పరిశ్రమల సంస్థకు నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన యశవంతరాజ్ నాగిరెడ్డిని జిల్లా పరిశ్రమల సంఘం ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. జిల్లా పరిశ్రమల సంఘం అధ్యక్షుడు వి.రామచంద్ర, కార్యదర్శి వాసే దేవ్ ఆధార్ నేతృత్వంలో సభ్యులు మర్చేడు మల్లికార్జునగౌడ, టి.శ్రీనివాసరావ్, వెంకటేశ్, నాగరాజ్, సుధాకర్, నాగప్ప పాటిల్, పవనకుమార్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి తదితరులు నూతన అధ్యక్షుడు యశవంత్‌రాజ్ నాగిరెడ్డిని సన్మానించారు.


బళ్ళారి జిల్లా వాణిజ్య, పరిశ్రమల సంస్థ అధ్యక్షుడు యశవంత్‌రాజ్‌కు సన్మానం చేస్తున్న వి.రామచంద్ర, టి.శ్రీనివాసరావ్ తదితరులు

మంత్రి రాకకు సన్నాహాలు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేశ్

కంప్లి, న్యూస్‌టుడే: జిల్లా మంత్రి జమీర్ అహ్మద్ 9న కంప్లి రానున్నారు. స్థానిక సత్యనారాయణ పేట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో బహిరంగ వేదికను ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే గణేశ్ సోమవారం పూర్వసిద్ధతా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్లికి మంత్రి రావడం సంతోషంగా ఉంది. కంప్లి అభివృద్ధికి మంత్రి వివిధ పనులకు నిధులు కేటాయించారు. మంత్రి సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల పార్టీ కార్యకర్తలు తరలిరావాలన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె.శ్రీనివాస రావు, కురుగోడు పురసభ అధ్యక్షుడు శేఖర్, పురసభ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నడిస్తే నరకం..బండెక్కితే ఒళ్లు హూనం

● పూర్వవని గడియార స్తంభం, అనంతపురం రహదారి పనులు

బళ్ళారి, న్యూస్‌టుడే: నగర పాలికె వ్యాప్తిలో గడిగి చెన్నప్ప కూడలి మీదుగా నిరంతరం వాహనాల సంచారం ఉంటుంది. నాలుగు వైపుల నుంచి వచ్చే వాహనాలతో నిత్యం రద్దీగా కనిపిస్తోంది. ధర్నాలు, ప్రదర్శనలు, జాతరల సమయంలో గంటల తరబడి వాహనదారులు ఇబ్బందులు పడాల్సిందే. రెండేళ్లుగా గడియార స్తంభం పనులతోపాటు అనంతపురం రహదారి విస్తరణ పనులు ప్రారంభం కావడంతో మరింత ఇబ్బందిగా మారింది. గడియార స్తంభం పనులను రెండేళ్ల నాడు అప్పటి మంత్రి బి.శ్రీరాములు ప్రారంభించారు. అనంతరం రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో పనులు ఆలస్యమయ్యాయి. ప్రస్తుత గడియార స్తంభం పనులు పూర్తయ్యాయి. రహదారి పనులు మాత్రం పెండింగ్‌లో ఉన్నాయి. స్తంభంలో ఇప్పటికే 6.7 అడుగుల విస్తీర్ణంలో గడియారం అమర్చారు. ఒకేసారి ఎనిమిది మంది పైకి వెళ్లడానికి లిఫ్ట్ పనులు సైతం పూర్తి చేశారు. గడియారం చుట్టూ అలంకరణ పనులు జరుగుతున్నాయి. గడిగి చెన్నప్ప కూడలి నుంచి బళ్ళారి రాఘవ కళామందిరం (ఐదిరా కూడలి) వరకు నాలుగు వరసల రహదారి విస్తరణ పనులు సంబంధించి మట్టి, కంకర పనులు పూర్తయ్యాయి. తారు, రోడ్డు విభాజక పనులు చేయాల్సి ఉంది.

బళ్ళారి నగరవాసులకు నిత్యం నరకం కన్పిస్తోంది. ఐదే ళ్లుగా గతుకుల వెన్నుపూసలు కదులుతున్నాయి.. నడిస్తే దుమ్ము, ధూళి పీల్చాల్సిందే. ఇలా ఏళ్ల తరబడి జరుగుతున్నా పెండింగ్ పనులు పూర్తి చేయడంలో అటు అధికార యంత్రాంగం, ఇటు ప్రజాప్రతినిధులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

ఆ మార్గంపై వెళ్లడం నరకమే

120 అడుగుల ఎత్తులో గడియారం స్తంభం పనులకు ఇబ్బంది కావడంతో చుట్టూ సుమారు 10 అడుగుల వరకు గ్రిల్‌ను ఏర్పాటు చేశారు. వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. నిత్యం ట్రాఫిక్ అంతరాయంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గడియారం స్తంభాన్ని ప్రారంభించాలని వాహనదారులు కోరుతున్నారు. గడిగి చెన్నప్ప కూడలి నుంచి బళ్ళారి రాఘవ కళామందిరం వరకు నాలుగు వరసల రహదారి కోసం మట్టి, కంకర, కంకర పొడిని చదును చేశారు. వాహనాల రాకపోకలతో దుమ్ము, ధూళి లేచి రహదారి ఇరువైపులా వ్యాపారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.


అసంపూర్తిగా గడియార స్తంభం పనులు

నవంబరు 2న ప్రారంభిస్తాం



గడిగి చెన్నప్ప కూడలిలో నిర్మిస్తున్న 120 అడుగుల గడియారం స్తంభం పనులు 99 శాతం పూర్తయ్యాయి. గడియారం, పైభాగంలో జాతీయ చిహ్నం (రాజముద్రిక), లిఫ్ట్ తదితర పనులు ముగిసిందాయి. చుట్టుపక్కల కాంక్రీట్ పనులు, దీపాల ఏర్పాటు పనులు ముగింపు దశలో ఉన్నాయి. అనంతపురం రహదారి పనులు ముగింపు దశలో ఉన్నాయి. తారు, రోడ్డు విభాజకం వేసే పనులు పూర్తి స్థాయిలో అవుతాయి. నవంబరు 2న గడియారం స్తంభంతోపాటు, అనంతపురం రహదారిని ప్రారంభించాలని ఎమ్మెల్యే చెప్పారు. అందుకు అనుగుణంగా సిద్ధం చేస్తున్నాం.

- హేమరాజ్, ప్రజాపనులశాఖ ముఖ్య ఇంజినీర్, బళ్ళారి


తారు వేయకపోవడంతో రోడ్డుపై దుమ్ము, ధూళి లేస్తున్న దృశ్యం



తాలూకా కార్యాలయం కూడలిలో నిరసన తెలియజేస్తున్న ఎస్‌యూసీఐ సభ్యులు

లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడికి నిరసన

బళ్ళారి, న్యూస్‌టుడే: లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ దాడిని ఖండిస్తూ ఎస్‌యూసీఐ నేతృత్వంలో సోమవారం బళ్ళారి నగరంలో ఆందోళన నిర్వహించారు. జిల్లా సమితి సభ్యులు నాగలక్ష్మి, సోమశేఖరగౌడ, డా.ప్రమోద్, నాగరత్న, హనుమప్ప, ఈశ్వరి, గోవింద్, రవికిరణ్ తదితరులు తాలూకా కార్యాలయం కూడలికి చేరుకుని ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ వ్యాప్తంగా ఎస్‌యూసీఐ ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. హమాస్ చేసిన దాడిని ఎత్తిచూపుతూ ఇజ్రాయెల్ గాజాపై ఏడాదిగా నిరంతరం దాడులు చేయడంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రులు, మసీదులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడికి పాల్పడి తొందని ఆరోపించారు. ఇజ్రాయెల్ దాడిలో సుమారు 42వేల మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నట్లు వివరాలు వ్యక్తం చేశారు. దాడిని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

చన్నప్పకు సత్కారం


కె.చన్నప్పను సత్కరిస్తున్న కళాకారులు, ఆర్.ఎం.ఎ.సభ్యులు

బళ్ళారి (గ్రామీణ): రాజ్యోత్సవ పురస్కారం ఎంపిక కమిటీ సభ్యుడిగా ఎన్నికైన రాఘవ స్మారక సంఘం గౌరవ అధ్యక్షుడు కనగోలు చన్నప్పను సోమవారం కళాకారులు, సంఘం సభ్యులు సత్కరించి అభినందనలు తెలిపారు. కళాకారులు డా.గాదిలింగనగౌడ, చన్నబసప్ప, రంగారెడ్డి, సంఘం సభ్యులు రామాంజనేయులు, ధనంజయ, శ్యాంసుందర్, సంఘం కార్యదర్శి ఎన్.ప్రకాష్, డా.రమేష్‌గోపాల్, ప్రభాకర్ పాల్గొన్నారు.

పురుగుమందు తాగి రైతు కూలీ ఆత్మహత్య

హొసపేటె, న్యూస్‌టుడే: మద్యం తాగటానికి ఇంట్లో డబ్బులు ఇవ్వలేదని తీవ్ర మనస్తాపంతో మహంతేశ్(35) అనే వ్యవసాయ కూలీ పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన హరపనహళ్లి తాలూకా అణిమేగతండాలో జరిగింది. ఆ ప్రాంతానికి చెందిన మహంతేశ్ ఇటీవలే తాగుడుకు అలవాటుపడ్డాడు. తన ఖర్చుల కోసం రూ.5వేలు ఇవ్వాలని ఆదివారం రాత్రి భార్యతో గొడవపడ్డాడు. డబ్బులివ్వటానికి ఆమె నిరాకరించింది. దీంతో తీవ్ర మనస్తాపంతో తండా శివారులోని ఓ పొలంలో పురుగుమందు తాగాడు. తీవ్ర అస్వస్థతతో ఉన్న ఆయన్ను మణిపాల్ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. మృతుడి భార్య మోతిబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై హలువాగలు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రాణాలు తీసిన కుక్కకాటు

హొసపేటె, న్యూస్‌టుడే: కుక్కకాటును నిర్లక్ష్యం చేయడంతో ఓ యువకుడు మృతిచెందిన ఘటన హరపనహళ్లిలో జరిగింది. ఆ ప్రాంతానికి చెందిన రైతు కుటుంబానికి చెందిన హనుమప్ప కుమారుడు ఆలూరు నాగరాజ్(26)ను నెలన్నర క్రితం కుక్క కరిచింది. దానిని ఆయన నిర్లక్ష్యం చేశారు. ఈ నెల 3 నుంచి యువకుడి ఆరోగ్యం బాగాలేకపోయింది. 5న కుటుంబ సభ్యులు ఆతన్ని దావణగెరె చిగటేరి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అందుకుంటూ ఆదివారం రాత్రి మృతిచెందాడు. కుక్కకాటు(రేబిస్)వల్ల మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీనిపై హరపనహళ్లి ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ఉరేసుకుని భర్త ఆత్మహత్య

హొసపేటె, న్యూస్‌టుడే: ఆరు నెలలక్రితం రోడ్డు ప్రమాదంలో భార్య మృతి చెందడంతో, ఏకాకి అయిన దేవేంద్రప్ప(44) అనే వ్యవసాయ కూలీ తీవ్ర మనస్తాపంతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన హడగలి తాలూకా మాగళలో జరిగింది. భార్య మృతి చెందిన తరువాత ఆదే బాధతో దేవేంద్రప్ప తాగుడుకు అలవాటుపడ్డాడు. ఆదివారం రాత్రి మాగళ గ్రామంలోని ఆత్మీయుల ఇంటికి వెళ్లానని చెప్పి, మార్గమధ్యలో ఓ విద్యుత్తు స్తంభానికి తను కట్టుకున్న లుంగీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న హిరేహడగలి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ప్లాస్టిక్ వస్తువులు స్వాధీనం


పూల వ్యాపారులనుంచి ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకుంటున్న సిబ్బంది

హొసపేటె, న్యూస్‌టుడే: కాలుష్య నియంత్రణ మండలి, నగరసభ అధికారులు సోమవారం పట్టణంలో పలు దుకాణాలపై ఆకస్మిక దాడి నిర్వహించారు. నగరసభ కమిషనర్ సి.చంద్రప్ప, పర్యావరణ ఇంజినీర్ ఆర్తీ, కాలుష్య నియంత్రణ మండలి అధికారిణి మీనాక్షి సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు. ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తున్న పూజా ట్రేడర్స్, రాజశ్రీ ట్రేడర్ అనే రెండు దుకాణాలను జప్తు చేశారు. సుమారు పదిహేను కిలోల, పూల విక్రయం ఇతర దుకాణాలపై దాడులు జరిగాయి. అన్నిచోట్ల పెద్ద ఎత్తున ప్లాస్టిక్ సంచులు, కవర్లు వాడుతున్నట్లు తేలింది. వాటిని సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం వారికి తాకీదులు జారీ చేస్తున్నాం, తీరు మారకపోతే కేసు నమోదు చేస్తామని కమిషనర్ హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక


జిల్లాస్థాయిలో నెగ్గి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన హొసపేటె విద్యార్థినులు

హొసపేటె, న్యూస్‌టుడే: విజయనగర జిల్లా హరపనహళ్లిలో 5న జరిగిన పీయూ కళాశాల విద్యార్థుల జిల్లా స్థాయి క్రీడాపోటీల్లో హొసపేటె పట్టణ విద్యార్థినులు సత్తాచాటారు. బాలికల జూనియర్ కళాశాల ఇద్దరు విద్యార్థినులు పరుగు పందెల్లో గెలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ద్వితీయ పీయూసీ విద్యార్థిని కవిత హొసూరు కొండ ప్రాంతంలో పరుగు పందెంలో ప్రథమ, 1500 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. మరో విద్యార్థిని టి.అమృత ట్రిపుల్ జంప్, వంద మీటర్ల పరుగు పందెంలో ప్రథమ, లాంగ్‌జంప్‌లో ద్వితీయ స్థానంలో నిలిచారు. నవంబరు 5నుంచి తుమకూరులో జరుగుతున్న రాష్ట్రస్థాయి పోటీల్లో వారు పాల్గొన్నారు.

బాలికలకు చట్టాలపై అవగాహన


బాలికలకు బహుమతులను అందజేస్తున్న సీడీపీవో అభిలాష

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: తమ హక్కుల సంరక్షణ ఉన్న చట్టాలపై బాలికలకు అవగాహన ఎంతో అవసరమని హొసదుర్గం సీడీపీవో అభిలాష తెలిపారు. సోమవారం హొసదుర్గంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు బాలకార్మిక నిషేధ చట్టంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలను ప్రారంభించి మాట్లాడారు. బాలికలు భవిష్యత్తులో స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడానికి వివిధ చట్టాలపై అవగాహన తోడ్పాటు ఇస్తున్నదన్నారు. పోటీల్లో పాల్గొన్న పూర్ణిమ, నీతు, చరణి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుపొందారు. విజేతలను పలువురు అభినందించారు.

చిరస్మరణీయుడు సిద్ధగంగా మఠాధిపతి

సిరుగుప్ప: సూర్య చంద్రులు ఉన్నంత వరకు తుమకూరు సిద్ధగంగా మఠాధిపతి దివంగత డా.శివకుమార్ స్వామి ప్రజల మనస్సుల్లో ఉంటారని కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి వి.సోమణ్ణ పేర్కొన్నారు. సిరిగేరి గ్రామంలో నాగాభూషణ ఆలయం ప్రాంగణంలో అన్నపూర్ణ క్రియేషన్ వారు ఏర్పాటు చేసిన సిద్ధగంగా మఠాధిపతి దివంగత డా.శివకుమార్ స్వామి జీవిత చరిత్ర సీడీని ఇతర ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. కల మతాలకు అతీతంగా పేదలు, బడుగు, బలహీన వర్గాల పిల్లలను చేరదీసి వారికి అన్నదానం, విద్యాదానం, వసతి సౌకర్యం కల్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేసి లక్షల మందిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారన్నారు. అలాంటి మహనీయుల చరిత్ర అందరూ తెలుసుకుని ఆచరిస్తే ఉత్తమ మార్గంలో జీవనం సాగించేందుకు సాధ్యపడుతుందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు లక్ష్మి, ఉపాధ్యక్షురాలు రాజమ్మ, తహసీల్దార్ విశ్వనాథ్, సీపీ సుందరేశ్ హోళెణ్ణనవర్, ఎవీ సిద్ధాం, అన్నపూర్ణ క్రియేషన్ అధ్యక్షుడు యర్రిస్వామి, గ్రామస్థులు పాల్గొన్నారు.


సిద్ధగంగా మఠాధిపతిపై ఏర్పాటు చేసిన సీడీని విడుదల చేస్తున్న కేంద్ర సహాయక మంత్రి సోమణ్ణ

కష్టపడి సంపాదిస్తేనే తృప్తి


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వైద్యులు రవికుమార్, కరగి సిద్ధలింగప్ప తదితరులు

బళ్ళారి, న్యూస్‌టుడే: దేశం అంటే మట్టి, నేల, జలం, కొండలు, గుట్టలు కాదు..మానవ సంపన్నులు నిజమైన దేశం.. మానవుల్లో శ్రద్ధ, శ్రమ, క్రమశిక్షణ, దేశభక్తి బలంగా ఉండాలని ఎం.జి.రవికిరణ్ విశ్లేషించారు. డా. రవికుమార్ అభిప్రాయపడ్డారు. బళ్ళారి జిల్లా శరణ సాహిత్య పరిషత్తు ఆధ్వర్యంలో సోమవారం బసవేశ్వర నగర్‌లోని విశ్వగురువు బసవ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నుడి..నడె సిద్ధాంతాలనే విశ్వగురువు బసవణ్ణ నమ్మకం. ఆధునిక ప్రపంచంలో ఏకకాలంలో శ్రీమంతులు కావాలని కోరుకుంటున్నారు. ఇలాంటి సంపద వచ్చినా తృప్తి ఉండదన్నారు. కష్టంతో వచ్చిన సంపద కొన్ని రోజులు పాటు ఉంటుందని బసవణ్ణ గట్టి నమ్మకమన్నారు. బీఎంఆర్‌సీ విశ్రాంత వైద్యుడు కర్గిన సిద్ధలింగప్ప మాట్లాడుతూ సుఖం, ప్రశాంత జీవనం శరణ మార్గం, ఆదర్శమన్నారు. రాష్ట్రీయ బసవదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.వి.రవిశంకర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. అనంతరం తరలివచ్చిన భక్తులు దర్శనం చేసుకుని ప్రసాదం స్వీకరించారు. డా.వీరేంద్రకుమార్, కె.బి.సిద్ధలింగప్ప, విజయ కిశోర్, సంధ్య కోలాచలం పాల్గొన్నారు.

మహిళలు శక్తియుక్తులను పెంచుకోవాలి

సింధనూరు, న్యూస్‌టుడే: ఏక్కడ స్త్రీని పూజిస్తారో ఆ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని, నారీ శక్తి మహత్తరమైందని రాష్ట్ర అక్కమహాదేవి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి బీకే.తులసీమాల పేర్కొన్నారు. సింధనూరు ఆర్జీఎం మైదానంలో సోమవారం రాత్రి ఏర్పాటైన 'సింధనూరు మహిళా దసరా' కార్యక్రమాన్ని ప్రారంభించి ఆమె మాట్లాడారు. మహిళల్లో అనేక రకాలుగా ఉన్నారు. గ్రామీణులు ఓ రకంగా, పట్టణవాసులు మరో రకంగా ఉంటారని అని వివరించారు. గ్రామీణ మహిళల్లో ప్రభుత్వాలు చైతన్యం తేవలసిన అవసరం ఉందని గుర్తుచేశారు. వారి వెనుకబాటుకు ఎటువంటి లోటుపాట్లు ఉన్నాయో కనుగొని కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పట్టణవాసులతో సరిసమానంగా వారిలో ఎదుగుదలకు కౌసల్య అభివృద్ధి చేపట్టాలని కోరారు. విద్యలో మహిళలు పురుషులతో పోటీపడి బాగానే రాణిస్తున్నా..తరువాత వివిధ రంగాల్లో ఎదుగుదలకు ముందడుగు వేయలేకపోతున్నారు. వారిలో మరింత సామర్థ్యం పెరగాలని సూచించారు. కార్యక్రమంలో రాయచూరు విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యురాలు డా.మీనాక్షి ఖండీమఠ, ముని రాబాద్-మహబూబ్‌నగర్ రైల్వే ప్రత్యేక అధికారి శృతి తదితరులు మాట్లాడారు. ఉదయం సిరిధాన్యాల వినియోగంపై ప్రజల్లో జాగృతి కోసం నగరసభ నుంచి ఏపీఎంసీ వరకు మారథాన్ జరిగింది. వివిధ పార్టీల నాయకులు, వైద్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.


సింధనూరు మహిళా దసరా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బీకే.తులసీమాల


సిరిధాన్యాలపై జాగృతి కోసం మారథాన్ చేస్తున్న నాయకులు, వివిధ వర్గాల ప్రముఖులు


పురాణ ప్రవచన కార్యక్రమంలో మాట్లాడుతున్న చికలపర్వి మఠం సదాశివ మహాస్వామీజీ

మాతృశక్తి మహిమను చాటే శ్రీదేవి పురాణం

మాన్వి: శ్రీదేవి పురాణం మాతృశక్తి ప్రాముఖ్యతను తెలియజేస్తుందని చికలపర్వి రుద్రమునీశ్వర మఠం సదాశివ మహాస్వామీజీ పేర్కొన్నారు. పట్టణంలోని సంగాపూర్ కిద్యత్ హిరేమఠ శాఖ మఠంలో దసరా మహోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీదేవి పురాణ ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పురాణాలు మనిషిలో మార్పునకు దోహదం చేస్తాయన్నారు. దైవ చింతన, ధార్మిక కార్యక్రమాల నిర్వహణ చాలా ముఖ్యమన్నారు. మఠాలు, దేవస్థానాలు, మందిరాలు అభివృద్ధి ద్వారా మన పరంపర, సంస్కృతి, సంప్రదాయాలకు సూచిక అన్నారు. ప్రముఖులు ముద్దయ్యస్వామి, ఉదయకుమారస్వామి, శరబయ్యశాస్త్రి, వీరభద్రయ్యస్వామి, ప్రభుస్వామి పాల్గొన్నారు.

ప్రతిభ ఎవరి సొంతం కాదు


పోటీ పరీక్షలకు శిక్షణ ప్రారంభిస్తున్న ఉపన్యాసకులు

ప్రారంభమైన కె-సెట్, నీట్ ఉచిత శిక్షణ

బళ్ళారి, న్యూస్‌టుడే: జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, కాలేజీ శిక్షణ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ పదవీ పూర్వ కళాశాలలో కుడు మాట్లాడుతూ ప్రభుత్వ పదవీ పూర్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విశేష ప్రతిభ ఉంటుంది. వెన్నుతట్టి ప్రోత్సహిస్తే చక్కగా రాణిస్తారు. విద్యార్థుల భవిత కోసం డీసీ, జడ్పీ సీఈవో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కె-సెట్, నీట్ ఉచిత శిక్షణ ప్రారంభించారని తెలిపారు. బళ్ళారి జిల్లాలో ప్రభుత్వ మున్సిపల్ పదవీ పూర్వ కళాశాల, ప్రభుత్వ బాలికల పదవీ పూర్వ కళాశాల, సండూరు, సిరుగుప్ప, కంప్లిలో శిక్షణ ప్రారంభమైనట్లు పేర్కొన్నారు. విద్యార్థులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ద్వితీయ పీయూసీ చదువుతున్న విద్యార్థులకు కె-సెట్, నీట్ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ప్రారంభమైంది. ద్వితీయ పీయూసీ ఉప నిర్దేశకుడు మాట్లాడుతూ, ప్రధాన ఆచార్యులు నాగేశ్వరరావు, అంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప నిర్దేశ


రేడియోపార్కులోని ప్రభుత్వ పదవీ పూర్వ కళాశాలలో హాజరైన విద్యార్థులు


ప్రభుత్వ మున్సిపల్ కళాశాలలో శిక్షణకు హాజరైన విద్యార్థులు

అక్రమ కట్టడాలు తొలగించాలని ధర్నా


ప్రజాపనుల శాఖ అధికారికి వినతిపత్రం అందిస్తున్న దళిత సంఘాల కార్యకర్తలు

మాన్వి,న్యూస్‌టుడే: సిరివార తాలూకాలోని బాగలవాడ గ్రామంలో రహదారికి ఇరు పక్కలా ఉన్న ఆక్రమ కట్టడాలను తొలగించాలని డిమాండ్ చేస్తూ వివిధ దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేశారు. అక్రమ నిర్మాణాల కారణంగా రహదారి నిర్మాణం పనులు నిలిపివేయాల్సిన సంఘాలు ఆరోపించారు. గ్రామంలో సీసీ రోడ్డు, డ్రైనేజీల నిర్మాణానికి సంబంధించి రూ.2 కోట్లు విడుదలై రెండేళ్లు గడుస్తున్నా పనులు ప్రారంభం కాలేదన్నారు. ఈ సందర్భంగా ప్రజా పనుల శాఖ అధికారి శ్యాంసుందర్, కవితాళ ఎస్సై వెంకటేశ్ వచ్చి ఆందోళనకారులతో చర్చించారు. ఈనెల 15లోపు అక్రమ నిర్మాణాలను గుర్తించి కొలతలు వేసి వాటిని తొలగించిన తర్వాత రోడ్డు, మురుగు కాలువల పనులు చేపడతామని భరోసా ఇచ్చారు. దీంతో ఆందోళనకారులు నిరవధిక ధర్నా విరమించారు. ప్రముఖులు మల్లనగౌడ పాటిల్, అమరేశ్, భీరప్ప, గురప్ప, మౌనేశ్వర్, బసవరాజ్, అమరేశ్‌నాయక్, నాగరాజ్, జగదీశ్, మహాదేవప్ప పాల్గొన్నారు.

కమనీయం...శ్రీనివాసుని కల్యాణోత్సవం

హొసపేటె: నవరాత్రి సందర్భంగా పట్టణ రాణిపేట్‌లో ఉన్న రాఘవేంద్ర స్వామి మఠంలో సోమవారం శ్రీనివాస కల్యాణోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. లోకకల్యాణార్థ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. ఉదయం రాఘవేంద్రుని బృందావనానికి అభిషేకం, అలంకరించిన తరువాత శ్రీనివాసుని కల్యాణోత్సవాన్ని జరిపించారు. మహిళా మండలి తరువున భజన కార్యక్రమాలు జరిగాయి. మంత్రాలయం దాసప్రాజెక్టు నుంచి కీర్తనలను ఏర్పాటు చేశారు. ప్రముఖులు గురురాజ్ దిగ్గావి, మారుతి ఆచార్, అనంతపద్మనాభరావు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.


రాణిపేట రాఘవేంద్రస్వామి మఠంలో ఏర్పాటు చేసిన శ్రీనివాస కల్యాణోత్సవం

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

07-10-2024 (ఉ.8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1632.00	1616.54
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	14,639	3270
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	14,399	9,523
నీటి నిల్వ (టీ.ఎం.సి)	101.773	52.167

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) ప్రస్తుతసామర్థ్యం 105.788 టీఎంసీలు

నగర స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత


గాంధీ జయంతిలో పాల్గొన్న మేయర్ ముల్లంగి నందీష్, అధికారులు, ప్రధాన ఆచార్యులు

బళ్ళారి, న్యూస్‌టుడే: బళ్ళారి నగరాన్ని పరిశుభ్రమైన సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు స్వచ్ఛతా పట్ల స్వతనిస్తూ నగర పాలికెతో చేతులు కలపాలని నగర పాలికె మేయర్ ముల్లంగి నందీష్ కోరారు. బళ్ళారి ప్రభుత్వ పాలిటెక్నిక్, నెహ్రూ యువజన కేంద్రం, బీయూ యువజన సంఘం సంయుక్తంగా సోమవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమాన్ని మేయర్ ప్రారంభించి మాట్లాడారు. బళ్ళారి నగర పాలికెలో నిత్యం వ్యర్థాలను సేకరిస్తున్నారు. ఇంట్లో పోగవుతున్న వ్యర్థాలను తడి, పొడి, ప్రమాదకర వస్తువులను వేర్వేరు చేసి పాలికె వాహనంలో వేస్తే పరిశుభ్రత కార్యక్రమాలకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఇలా చేయ చేస్తే సౌందర్య ఎరువుల తయారీకి అనుకూలంగా ఉంటుందన్నారు. జిల్లా ఆవతీశాభివృద్ధి పర్యావరణ ఫ్యాట్ మాట్లాడుతూ ప్రతి రోజు నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

స్పందన వందనం


వర్షపు నీరు మళ్లించక ముందు రహదారి దుస్థితి


చదును చేసి నీటిని మళ్లించిన తర్వాత రహదారి

బళ్ళారి, న్యూస్‌టుడే: బళ్ళారి నగరపాలికె పరిధిలోని 34వ వార్డులో అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ సోమవారం శ్రీకారం చుట్టారు. 'ఈనాడు'లో ఫ్రె.34వ వార్డు అభివృద్ధికి ఆమడ దూరం' అనే శీర్షికన వార్త సోమవారం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై మాజీ మేయర్, స్థానిక కార్పొరేటర్ మోదవల్లి రాజేశ్వరి స్పందించి ఆ వార్డులో పర్యటించారు. స్థానిక వాసవి స్కూల్ రహదారి ఇన్నారెడ్డి కాలనీ మొదటి క్రాస్‌లో రహదారి ప్రారంభంలో మోకాలు లోతు గుంతలు పడి...వర్షపు నీరు నిలబడి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఆరు నెలలుగా స్థానిక ప్రజలు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. గతంలో 'ఈనాడు'లోనూ వార్త ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో ఆమె సోమవారం నగర పాలికె సిబ్బందితో పాటు, పొక్లెయిన్ తీసుకువచ్చి గుంతలను చదును చేయించారు. నిల్వ నీటిని మురుగు కాలువకు మళ్లించారు. స్థానిక ప్రజలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు.

(c) eenadu

సమాజ శ్రేయస్సుకే రైతే ఉద్యమం



వేదికపై వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, ఇతర ప్రతినిధులు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: దేశంలో రైతు ఉద్యమాలన్నీ సమాజ శ్రేయస్సుకేనని మాజీ మంత్రి, ఏపీ రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కొనసాగిన ఉద్యమంలో కన్నుమూసిన 700 మంది అన్నదాతలకు నష్ట పరిహారాన్ని ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేరళ తరహాలో దేశ వ్యాప్తంగా సేద్యం కోసం రైతులు తీసుకున్న అన్ని రుణాలనూ మాఫీ చేసేలా చట్టాన్ని తీసుకురావాలని కేంద్రానికి సూచించారు. బెంగళూరు గాంధీభవన్‌లో సోమవారం ప్రారంభమైన దక్షిణాది రాష్ట్రాల సంయుక్త కిసాన్ మోర్చా నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేరళలో స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయడం, పంటల కనీస మద్దతు ధర పెంపు, ధరల పెంపునకు చట్టబద్ధత కల్పించేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు నుంచి వివిధ రైతు, రైతు కూలీ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో సమావేశాలకు హాజరయ్యారు. ఏపీ రాష్ట్ర సాగునీటి సంఘాలు, వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, వివిధ సంఘాల నాయకులు డి.హరినాథ్, పి.జమలయ్య, చుండూరు రంగారావు, చిట్టిపాటి వెంకటేశ్వర్లు, తోట ఆంజనేయులు, రామానాయుడు తదితరులు సమావేశాల్లో పాల్గొన్నారు. మంగళవారం సాయంత్రం వరకు సమావేశాలు కొనసాగనున్నాయి.



వివిధ రాష్ట్రాల నుంచి సమావేశానికి హాజరైన ప్రతినిధులు

హుషారుగా దేహదారుఢ్య పోటీలు



పోటీల్లో కొందరు యోధుల విన్యాసాలు

శివమొగ్గ, న్యూస్‌టుడే : యువ దసరాలో భాగంగా శివమొగ్గ మహానగర పాలికె, జిల్లా దేహదారుఢ్య సంఘం ప్రతినిధులు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవన్‌లో ఆదివారం రాత్రి నిర్వహించిన పోటీలకు చక్కని స్పందన లభించింది. బెంగళూరు, చిక్కమగళూరు, హాసన, బెళగావి, మంగళూరు తదితర ప్రాంతాల నుంచి 220కు పైగా పోటీదారులు వచ్చారు. వీరికి 55 నుంచి 90 కిలోల వరకు ఆరు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది పోటీలకు చక్కని స్పందన ఉందన్నారు. ఆయా విభాగాల్లో విజేతలకు ఆకర్షణీయమైన ట్రోఫీలు, బహుమతులను నిర్వాహక ప్రతినిధి యోగేశ్ ప్రదానం చేశారు.

రాచనగరి గుమ్మాలకు వనవాటిక సిరులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: పర్యాటకరంగానికే పేరొందిన మైసూరులో మరో విహార కేంద్రం అందంగా రూపుదాల్చింది. గులాబీ మొక్కలు, ఏపుగా పెరిగిన వెదురు పొదలు, ఔషధ గుణాల మొక్కలు, పండ్ల చెట్లతో లింగాంబుధి ఉద్యానవనం మెరిసిపోతూ.. విహారానికి వచ్చిన వారిని మురిపిస్తోంది. దసరా వేళ ఈ వనవాటికను మరింతగా తీర్చిదిద్ది, పర్యాటకుల కోసం ఇటీవలే సిద్ధం చేశారు. దసరా ఉత్సవాలు తిలకించేందుకు వచ్చే వారు మైసూరు మృగాలయాన్ని సందర్శిస్తుంటారు. పనిలో పనిగా అక్కడికి చేరువలోని లింగాంబుధి ఉద్యానవనంలో విహరించడం ఓ మధురానుభూతికి తార్కాణం. బెంగళూరు లాల్‌బాగ్ తరహాలో విభిన్న వృక్షరాజాలకు ఇది నెలవు. పర్యావరణ ప్రేమికులు, మొక్కల పరిశోధకులు, వృక్షశాస్త్రం అభ్యసించే విద్యార్థులు ఈ కేంద్రాన్ని తరచుగా సందర్శిస్తారు. వివిధ ఆకారాల్లో కత్తిరించిన మొక్కలు ఆకట్టుకుంటున్నాయి. అరుదైన 350 అపూర్వమైన మొక్కలను ఇక్కడే పెంచుతున్నారు.

✦ మహారాణి కృష్ణవిలాస్ లింగరాజమ్మణ్ణి జ్ఞాపకార్థం ముమ్మడి కృష్ణరాజ ఒడయర్ 1828లో 250 ఎకరాల్లో చెరువు, వంద ఎకరాల్లో ఉద్యానవనాన్ని అభివృద్ధి చేశారు. అందులో కొంత భాగాన్ని ఉద్యానవనాల శాఖ అరుదైన మొక్కలకు ప్రత్యేకించి.. విస్తరించింది. దాల్చిన చెక్క, అంజూర, అర్జున్, ఎర్రచందనం, టేకు, శ్రీగంధం, బుద్ధ వెదురు, జపాన్ వెదురు, నల్ల వెదురు తదితర 15 రకాల మొక్కలతో పాటు 13 రకాల గులాబీలు ఈ వనంలో మాత్రమే చూడొచ్చు. మైసూరు వీళ్యదెల, మల్లిగె, అత్తిమర, బీన్, కృష్ణ అంజూర, మైసూరు అంజూర, నల్లేరు కాయ.. ప్రత్యేకతలు ఇక్కడ తెలుసుకోవచ్చని ఉద్యానవనాల శాఖ అధికారులు తెలిపారు.



మైసూరు నగర వాకిట ఆకట్టుకునే లింగాంబుధి ఉద్యానవనం



ఉద్యానవనంలో బొమ్మల ఆకారంలో మొక్కలు



మొక్కలకు నీరు పడుతున్న కార్మికులు

శక్తిమాత.. భక్త ప్రదాత



శాకంబరిగా బనశంకరిమాత



అశ్వవాహినిగా రాజరాజేశ్వరి మహంకాళి



గరుడవాహిని.. ప్రసన్నపార్వతి



గవిగంగాధరేశ్వర ఆలయంలో దుర్గాపరమేశ్వరి



పంచముఖ గాయత్రి మాతగా అంబాభవాని

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే: సింహాసన గతానిత్యం పద్మాశ్రిత కరద్వయా...శుభదాస్తు సదాదేవి స్కందమాత యశస్విని! శుభ శరన్నవరాత్రుల ఐదో రోజైన సోమవారం భక్తులు స్కందమాతగా అవతారమెత్తిన ఆదిపరాశక్తిని ఎంతో భక్తి ప్రపత్తులతో ఆరాధించారు. తమ సంతానం కూడా గౌరీమాత పుత్రుడైన స్కందుడు.. కుమారస్వామిగా ఎదగాలని పోషకులంతా అమ్మవారిని ప్రార్థిస్తుంటారు. నిజంగా స్కందుడంటే దేవసేనాధిపతి. సర్వ పూజ్యుడు. అలాంటి మేలిమి రూపంలో అమ్మవారిని అలంకరించి, భక్తుల దర్శనానికి అవకాశం కల్పించారు. సాయంత్ర వేళ భక్తురాళ్లు అమ్మవార్ల దర్శనానికి ఉత్సాహంగా ఆలయాలకు చేరుకున్నారు. రాజధాని నగరంలోని బనశంకరిమాత వైవిధ్యమయ శాకంబరిగా దర్శనమిచ్చారు. ఆలు, వంకాయలు, దొండ, కంద, చేమ, పచ్చిమిరప, అరటి, బెండ, క్యారెట్, బీట్రూట్.. తదితర అనేక కూరగాయలను ఒడినిండా మూటగట్టుకుని భక్తులకు దర్శనమిస్తుంటే.. అక్కడే శాకంబరీదేవి తన పుత్రుడు స్కందుణ్ని ఒడిలో పెట్టుకుని మురిసిపోతున్నట్లు రూపుదాల్చింది. అశ్వవాహిని రాజరాజేశ్వరిగా బండే మహంకాళి, గాయత్రి అవతారంలో భవానీమాత, నారాయణ స్వరూపంలో ప్రసన్నపార్వతి, సనాతన గవిగంగాధర దేవస్థానం గుహలో వెలసిన దుర్గాపరమేశ్వరి- అన్నపూర్ణ అవతారమెత్తారు. హొరనాడు అన్నపూర్ణేశ్వరి, మంగళూరు మంగళాదేవి, ధర్మస్థలలో పార్వతీదేవి తదితరులు సుందర లావణ్యరూపాల్లో భక్తుల పూజలందుకున్నారు.

స్కందమాతా.. నమోనమః

బళ్లారి (గ్రామీణ), న్యూస్‌టుడే: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదోరోజు బళ్లారిలో అమ్మవారిని స్కందమాతగా అలంకరించి పూజలు చేశారు. కనకదుర్గమ్మను ప్రత్యేకంగా అలంకరించారు. పెద్దమ్మ తల్లికి పండ్లతో, సంతోషిమాతకు సిద్ధిదాత్రి, ఏళుమక్కళతాయి, విద్యానగర్ దుర్గమ్మ, వాసవీమాతకు స్కందమాతగా అలంకరించారు. చిన్నదుర్గమ్మ ఆలయంలో వందలాది మంది మహిళలకు ఒడిబియ్యం పోశారు. లక్షకుంకుమార్చన నిర్వహించారు. పటేల్‌నగర్ దుర్గా ఆలయంలో హగరిబొమ్మనహళ్లి శాసనసభ్యుడు నేమిరాజ్‌నాయక్ పూజలో పాల్గొన్నారు.

ఆలయాలకు పండగ కళ

కోలారు, న్యూస్‌టుడే: శరన్నవరాత్రులను పురస్కరించుకుని కోలారు జిల్లాలోని ముళబాగిలు తాలూకాలోని అన్ని ఆలయాలకూ పండగ కళ వచ్చింది. అంజనాద్రి బెట్టపై నాంచారమ్మ ఆలయంలోని అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ముళబాగిలు సమీపంలోని సూర్యనారాయణస్వామి ఆలయంలో స్వామి వారిని పసుపు, వివిధ రకాల పుష్పాలతో సోమవారం అలంకరించారు. ఆలయాలకు వస్తున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.



సూర్యనారాయణ స్వామికి పుష్పాలంకరణ



పూల అలంకరణలో నాంచాలమ్మ

నిరంతం జ్ఞాన సాధనతో ఉపాధి



ఆచార్య జగదీశ్ గోపాలన్‌ను సత్కరిస్తున్న ఆచార్యులు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: విద్యార్థులు జ్ఞానాన్ని, కౌశల్యాన్ని నిరంతరం పొందుతూ ఉంటే, ఉపాధి అవకాశాలు మెరుగవుతూ ఉంటాయని భారతీయ విజ్ఞాన సంస్థ ఏరోస్పేస్ ఇంజినీరింగ్ విభాగం ఆచార్యుడు డాక్టర్ జగదీశ్ గోపాలన్ వివరించారు. నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆఫ్ కర్ణాటకకు చెందిన డాక్టర్ హెచ్ నరసింహయ్య నేషనల్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో ఆచార్యుల నుంచి సత్కారాన్ని అందుకుని, విద్యార్థులకు సోమవారం జ్ఞాన దీక్ష ఇచ్చి మాట్లాడారు. సమాజంలో చిట్టచివరి వ్యక్తికీ సాంకేతికత ప్రయోజనాలు అందితేనే మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. పరిశోధనలు, అధ్యయనాలు విఫలమైతే శాస్త్రవేత్తలకు బాధ కలుగుతుందని స్పష్టం చేశారు. ఆ వైఫల్యాలనే విజయానికి మెట్లుగా మలుచుకోవాలని సూచించారు. కుటుంబం, ఆరోగ్యం, స్నేహం, కౌశల్యం, సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఏపనైనా చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పాలికెలో దక్షిణ వలయం జాయింటు కమిషనర్ డాక్టర్ హెచ్ఆర్ శివకుమార్, నేషనల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధులు డాక్టర్ హెచ్ఎన్ సుబ్రహ్మణ్య, వైజీ మధుసూదన్, వీ వెంకట శివారెడ్డి, బీఎస్ అరుణ్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈతలో సత్తా చాటిన రజనీ లక్క

ఆరు బంగారు, ఒక రజత పతకం సాధన

బళ్లారి, న్యూస్‌టుడే: 25వ రాష్ట్ర మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్-2024 పోటీల్లో బళ్లారికి చెందిన రజనీ లక్క విజేతగా నిలిచి ఆరు బంగారు, ఒక రజత పతకం సాధించారు. రాష్ట్ర మాస్టర్స్ స్విమ్మింగ్ పోటీలు బెంగళూరులో ఈ నెల 5 నుంచి రెండు రోజులు పాటు జరిగిన ఈత పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి పోటీదారులు పాల్గొన్నారు. బళ్లారి జిల్లా నుంచి రజనీ లక్క ప్రాతినిధ్యం వహించారు. ఈత పోటీల్లో 100 మీటర్లు బ్యాక్ స్ట్రోక్, 200 మీటర్లు ఐఎం, 50 మీటర్లు ఫ్రీస్టైల్, 50 మీటర్లు బటర్ ఫ్లై, 4×50 మీటర్లు రిలే విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన బంగారు పతకాలు సాధించారు. ఒక రజత పతకం సాధించారు. రజనీ లక్క నేటి వరకు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో 100కుపైగా పతకాలు సాధించారు. నవంబరు 10 నుంచి మూడు రోజుల పాటు భోపాల్ జరిగే జాతీయ స్థాయి ఈత పోటీలకు ఎంపికయ్యారు. మాస్టర్స్ స్విమ్మింగ్ పోటీల్లో రాణించిన రజనీ లక్కను పలువురు అభినందించారు.



విజేతగా నిలిచిన రజనీ లక్కకు పతకం అందజేస్తున్న దృశ్యం

భారీగా డ్రగ్స్ స్వాధీనం

మంగళూరు : మంగళూరులో మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్న వారికి డ్రగ్స్ సరఫరా చేస్తున్న నైజీరియాకు చెందిన పీటర్ ఐకెడి బెలనోవు (38)ని సీసీబీ పోలీసులు బెంగళూరులో సోమవారం అరెస్టు చేశారు. అతని నుంచి రూ.6 కోట్ల విలువైన 6.310 కిలోల ఎంఈఎంఏ మాత్రలను జప్తు చేసుకున్నారు. దొమ్మసంద్ర పరిధిలోని సూలికుంటెలో బాడుగ ఇంట్లో ఉంటున్న అతన్ని అరెస్టు చేశారు. మాదక ద్రవ్యాలతో సహా, అతన్ని తమతో పాటు మంగళూరుకు తోడ్కొని వచ్చారు.

వెంటాడిన 'కరోనా' పాపం

(మల్లేశ్వరం), న్యూస్‌టుడే : ఆర్థిక శాఖలో సలహాదారుగా ఉన్న జీపీ రఘును విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కరోనా మహమ్మారి సమయంలో పీపీఈ కిట్లు, ఇతర సరంజామా, ఔషధాల కొనుగోలులో అక్రమాలకు సంబంధించి ఆయనపై వేటువేశారు. భాజపా ప్రభుత్వం అధికారంలో ఉన్నసమయంలో ఆయన అక్రమాలకు పాల్పడ్డారని నివేదిక రావడంతో ప్రభుత్వం ఈ ఆదేశాలు ఇచ్చింది.

డీఎస్పీ శ్రీధర్ అరెస్టు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : బిట్‌కాయిన్ కుంభకోణం కేసులో నిందితులకు అనుకూలంగా వ్యవహరించిన ఆరోపణలపై డీవైఎస్పీ శ్రీధర్ పూజార్‌ను సిట్ అధికారులు సోమవారం సాయంత్రం అరెస్టు చేశారు. విచారణకు హాజరు కావాలని ఆయనకు అధికారులు నోటీసులు ఇచ్చారు. సీఐడీ కార్యాలయంలో విచారణ చేసిన అనంతరం, ఆయనను అరెస్టు చేశామని ప్రకటించారు. న్యాయమూర్తి ముందు హాజరు పరచి తమ అదుపుకు అప్పగించామని కోరతామని అధికారులు తెలిపారు.

మంత్రిపైనా ఆరోపణలు

మైసూరు, న్యూస్‌టుడే: నగరాభివృద్ధి శాఖ మంత్రి భైరతి సురేశ్‌పై నేను కేసు నమోదు చేస్తానని సహ కార్యకర్త స్నేహమయి కృష్ణ వెల్లడించారు. ముడా అక్రమాలకు సంబంధించి పలు దస్త్రాలను కనిపించకుండా పోవడం వెనుక ఆయన హస్తం ఉందన్నారు. దీనిపై ఇప్పటికే పోలీసు డైరెక్టర్ జనరల్ అలోక్‌మోహన్‌కు ఫిర్యాదు చేశానని చెప్పారు. జులై 26న ముడా కార్యాలయంపై లోకాయుక్త దాడి చేసిన సమయంలో జరిగిన ఘటనలను, జప్తు చేసుకున్న దస్త్రాలపై మంత్రికి కొందరు అధికారులు వివరాలు అందించారని ఆరోపించారు.

కన్నడలోనే నామఫలకాలు

బెంగళూరు (శివాజీనగర): అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలపై కన్నడలోనే నామఫలకాలు పెట్టడం తప్పనిసరి అని ప్రభుత్వం స్పష్టం చేసింది. కర్ణాటకలో కన్నడే పాలనా భాష అని ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో నామఫలకాలను మార్చుకోవాలని అధికారులకు ప్రభుత్వం సూచించింది. ఒకవేళ అనివార్యం అయితే 40 శాతంలో ఇతర భాషల్లో నామఫలకాలు ఉంచుకోవచ్చని సూచించింది.

దర్శన్‌ను కలిసిన సతీమణి, స్నేహితులు



భర్తను కలవడానికి వెళ్తున్న సతీమణి విజయలక్ష్మి, స్నేహితులు

బళ్లారి, న్యూస్‌టుడే: రేణుకా స్వామి హత్య కేసులో బళ్లారి కేంద్ర కారాగారంలో ఉన్న నిందితుడు, నటుడు దర్శన్‌ను ఆయన భార్య విజయలక్ష్మితో పాటు స్నేహితులు సోమవారం మధ్యాహ్నం కలిశారు. 45 రోజులుగా కారాగారంలోని ప్రత్యేక భద్రత బ్యారెక్‌లో ఉన్నాడు. మధ్యాహ్నం 12 గంటలకు భార్య విజయలక్ష్మితో పాటు స్నేహితులు అనుషా శెట్టి, గ్రేస్ మెర్సీ జైలుకు వచ్చారు. అంతకు ముందు ప్రశాంత్‌నాయుడు జైలు వద్దకు వచ్చి ఆధార్‌కార్డులను చూపించి రికార్డ్‌లో నమోదు చేయించారు. సతీమణి విజయలక్ష్మి రెండు సంచుల్లో బేకరీ పదార్థాలు, పండ్లు, దుస్తులను తీసుకొచ్చారు. వాటిని జైలు సిబ్బంది పరిశీలించి ప్రత్యేక సందర్శకుల గదిలోకి అనుమతించారు. ప్రత్యేక బ్యారెక్‌లో ఉన్న దర్శన్‌ను భద్రత మధ్య సందర్శకుల గదికి తీసుకొచ్చారు. సుమారు 30 నిమిషాలపాటు సతీమణి, వచ్చిన స్నేహితలతో దర్శన్ మాట్లాడారు. ఈ నెల 9న బెయిల్‌పై విచారణ విషయాన్ని మాట్లాడినట్లు తెలిసింది. విజయలక్ష్మి విలేకరులతో మాట్లాడటానికి నిరాకరించారు.



బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	60
క్యారెట్-	65
బీరకాయలు-	40
క్యాబేజి-	20
కాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	30
దొండకాయలు-	35
పొట్లకాయ-	35
టమాటా(నాటు)-	80
టమాటా (సాధారణ)-	65
గుమ్మడి-	40
ఆలుగడ్డ-	40
ఉల్లిగడ్డలు(మేలురకం)-	70
ఉల్లిగడ్డలు(సాధారణ)-	50
వెల్లుల్లి :	390
సాంబారు ఉల్లి-	95
బీట్‌రూట్-	25
వంకాయలు-	40
బెండకాయలు-	40
ముల్లంగి-	40
నిమ్మకాయ-	200
వాషింగ్టన్ ఆపిల్ :	315
సిమ్లా ఆపిల్-	155
గ్రీన్ ఆపిల్-	335
అరటి కాయలు-	45
సపోటా-	45
పైనాపిల్-	38
బొప్పాయి-	45
ఆరంజి-	80
బత్తాయి-	70

దొంగల ముఠాకు అర్చకుడి సహకారం

ఉడుపి, న్యూస్‌టుడే: తాను సేవలు అందిస్తున్న గంగొళ్లి ఖార్వికేరి మహాకాళి ఆలయంలో దొంగతనం చేసిన నిందితులకు సహకారాన్ని అందించిన ఆరోపణలపై అర్చకుడు నరసింహభట్‌ను ఉడుపి ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి 256 గ్రాముల ఆభరణాలను జప్తు చేసుకున్నారు. వీటిలో కొన్నింటిని బ్యాంకులు, సొసైటీల్లో తాకట్టు పెట్టి రుణం తీసుకున్నాడని ప్రాథమిక విచారణలో గుర్తించి, జప్తు చేసుకున్నారు.

కాబోయే భార్యకు ఉరి

మైసూరు, న్యూస్‌టుడే: తనకు కాబోయే భార్య కవిత (20)కు ఉరివేసి.. నిరంజన్ అలియాస్ జగ్గ (24) అనే యువకుడు పరారయ్యాడు. హెచ్‌డీ కోటె తాలూకా హిరేహళ్లి గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. అక్టోబరు 21న వీరిద్దరి వివాహం చేయాలని పెద్దలు నిర్ణయించారు. కవిత తల్లిదండ్రులు పొలానికి వెళ్లిన సమయంలో ఇంటికి వచ్చిన జగ్గ ఆమెతో గొడవ పెట్టుకుని ఉరి వేసి హత్య చేసి పరారయ్యాడు. నిందితుని కోసం హెచ్‌డీ కోటె ఠాణా పోలీసులు గాలింపు తీవ్రం చేశారు.

గృహలక్ష్మి లబ్ధిదారుల పేర్ల తొలగింపు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: గృహలక్ష్మి పథకం కింద ప్రభుత్వం ప్రతి నెలా ఇంటి యజమానురాలికి రూ.2 వేలు ఇస్తోంది. ఇప్పటికీ కొందరికి నాలుగు నెలలుగా, మరికొందరికి మూడు నెలలుగా నగదు చెల్లించడం లేదు. ఆదాయ పన్ను చెల్లిస్తున్న మహిళలు, ఇతర ఆదాయం దండిగా ఉన్న వారి ఖాతాలకు నగదు చెల్లించబోమని మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్ తెలిపారు. ఇదే క్రమంలో తాము 1.72 లక్షల మంది లబ్ధిదారుల పేర్లను పథకం నుంచి తొలగించామని చెప్పారు. విజయదశమి పూర్తయ్యేలోగా మిగిలిన లబ్ధిదారుల ఖాతాలకు నగదు జమ చేస్తామని ఆమె పేర్కొన్నారు.

గాడిద పాల వంచన కేసులో ముగ్గురి అరెస్టు







నిందితులు నూతలపాటి మురళి, కావలపల్లి ఉమాశంకర్ రెడ్డి, సయ్యద్ మహ్మద్ గౌస్

హొసపేటె, న్యూస్‌టుడే: విజయనగర జిల్లా హొసపేటెలో జెన్నీమిల్క్ పేరిట గాడిదలు, వాటి పాల విక్రయ కంపెనీ కార్యాలయం ప్రారంభించి రైతులను వంచించిన కేసులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు నిందితులను సోమవారం హొసపేటె పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల్లో నూతలపాటి మురళి(43), కావలపల్లి ఉమాశంకర్(33), సయ్యద్ మహ్మద్ గౌస్(27) ఉన్నారు. విజయనగర ఎస్పీ బి.ఎల్.శ్రీహరిబాబు తెలిపిన ప్రకారం కేసు వివరాలు.. కంపెనీ ఎండీగా పరిచయం చేసుకున్న మొదటి నిందితుడు, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వేదాయపాళ్యం, కేశవులు నగర్‌కు చెందిన నూతలపాటి మురళి, అన్నమయ్య జిల్లా గాలివీడుకు చెందిన కావలపల్లి ఉమాశంకర్ రెడ్డి (మేనేజర్), కడప జిల్లా పోరుమామిళ్ల మండలానికి చెందిన సయ్యద్ మహ్మద్ గౌస్ (సూపర్‌వైజర్)లతో కలిసి మే నెలలో హొసపేటె బస్‌డిపో మార్గంలో జెన్నీమిల్క్ అనే కంపెనీ కార్యాలయాన్ని ప్రారంభించి, కొంత మంది సిబ్బందిని నియమించి ప్రజలను మోసం చేశారని పోలీస్ అధికారులు వివరించారు.

భారీగా గంజాయి ధ్వంసం

బీదర్, న్యూస్‌టుడే : మహారాష్ట్ర-కర్ణాటక సరిహద్దు ప్రాంతం బసవ కల్యాణ తాలూకా ఉజళాంబ గ్రామంలో కంది చేను మధ్యలో అక్రమంగా సాగు చేసిన రూ.2 కోట్ల విలువైన గంజాయి మొక్కలను పోలీసులు సోమవరం నాశనం చేశారు. మహారాష్ట్రకు చెందిన రైతు బసవంత ఈ పొలాన్ని కౌలుకు తీసుకుని గంజాయి సాగు చేస్తున్నట్లు వచ్చిన సమాచారంతో పోలీసులు దాడి చేశారని ఎస్పీ ప్రదీప్ గుంటి తెలిపారు. ఆరడుగుల ఎత్తున గంజాయి మొక్కలు పెరిగాయని గుర్తించారు. పరారీలో ఉన్న నిందితుని కోసం బసవకల్యాణ గ్రామీణ ఠాణా పోలీసులు గాలింపు తీవ్రం చేశారు.



గంజాయి పరిశీలిస్తున్న అధికారులు



పీచు మిఠాయి.. తినేవారేరీ?

చూడగానే ఊదా (పింక్) రంగులో పీచు మిఠాయి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేది. రసాయనిక వర్ణాలు వినియోగించకూడదన్న నిబంధన అమలులోకి రావడంతో తెల్లని పీచుమిఠాయిలతోనే కొందరు వ్యాపారులు మైసూరుకు తరలి వచ్చారు. రద్దీ కూడళ్లలో, బాలలు ఎక్కువగా ఉన్న చోటా వీటి కొనుగోలుకు ఎవరూ ముందుకు రావడం లేదు. పీచు మిఠాయి తెల్లగా ఉండడంతో ఎవరినీ ఆకర్షించడం లేదని చిరు వ్యాపారులు ఆక్రోశించారు. దీనితో పాటు బాంబే మిఠాయి విక్రయాలు పూర్తిగా నిలిచిపోయాయి. వ్యాపారం లేక, నిరాశగా కూర్చున్న ఒక చిరువ్యాపారి ఫొటో ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతుంది.

\- న్యూస్‌టుడే, మైసూరు

(c) eenadu

బెంగళూరు

•బెంగళూరు •హోసూరు

దసరాకు ఏపీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

బెంగళూరు (మత్తికెరె) న్యూస్‌టుడే: ఏపీఎస్‌ఆర్టీసీ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల సందర్భంగా 9 నుంచి సాధారణ ఛార్జీలతో ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు సంస్థ అసిస్టెంట్ మేనేజర్ రవీంద్రారెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన పట్టణాలు తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, ఒంగోలు, ప్రొద్దుటూరు, విజయవాడ, కావలి, తదితర ప్రాంతాలకు ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తెచ్చామన్నారు. రాను పోను ఒకేసారి టికెట్లు బుక్ చేసుకునే ప్రయాణికులకు ఛార్జీలో 10 శాతం రాయితీ ఉంటుందని, ఎలాంటి అదనపు ఛార్జీలు ఉండవన్నారు. ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం ఉందని, ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రత్యేక వాననీటి కాలువ నిర్మాణానికి చర్యలు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: భారీ వర్షాలకు తరచూ ముంపునకు గురవుతున్న యలహంక కేంద్రీయ విహార్ అపార్ట్‌మెంటు వద్ద ప్రత్యేక వాననీటి కాలువ నిర్మించాలనే ప్రతిపాదనలు ఉన్నట్లు పాలికె చీఫ్ కమిషనర్ తుషార్‌గిరినాథ్ తెలిపారు. సోమవారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ పదేపదే ఆ ప్రదేశం ముంపునకు గురవుతున్న నేపథ్యంలో ప్రత్యేక చర్యలు చేపడతామని చెప్పారు. రాజ కాలువ ఆక్రమణలను గుర్తించడంతోనే విహార్ అపార్ట్‌మెంటు వర్షాలకు మునిగిపోతోందని అన్నారు. హంపీ నగర, నందిని లేఅవుట్, యలహంక ప్రాంతాల్లో శనివారం రాత్రి భారీ వర్షం కురిసిందని, లోతట్టు ప్రాంతాలపై నిఘా వేసి ముంపు నుంచి వాటిని తప్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

హోసూరు కబుర్లు

బడ్జెట్‌లో విద్య, క్రీడలకు అధిక నిధులు



సైకిళ్లతో విద్యార్థులు, ఎమ్మెల్యే ప్రకాశ్

హోసూరు, న్యూస్‌టుడే: నగరపాలికె పరిధి ముల్లైనగరులోని ప్రభుత్వ హయ్యర్ సెకండరీ పాఠశాలలో శాసనసభ్యుడి క్షేత్ర అభివృద్ధి నిధి నుంచి రూ.17 లక్షలతో చేపట్టిన పనులకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే వై.ప్రకాశ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఉచిత సైకిళ్లు పంపిణీ చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలోని ప్రభుత్వం బడ్జెట్‌లో విద్య, క్రీడలకు అధిక నిధులు కేటాయించి పెద్దపీట వేసిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పథకాలు, వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో పోషక ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు మహేష్‌బాబు, ప్రధానోపాధ్యాయుడు గాంధీ, డీఎంకే జిల్లా కోశాధికారి సుకుమార్, కార్పొరేషను ఆరోగ్య విభాగం ఛైర్మన్ మాదేశ్వరన్, హోసూరు యూనియను కార్యదర్శి గజేంద్రమూర్తి, త్యాగరాజన్ తదితరులు పాల్గొన్నారు.

గుంతల పూడ్చివేతలో భారీ అక్రమాలు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే: రాష్ట్ర రాజధాని బెంగళూరులోని రహదారుల మరమ్మతులు, గుంతల పూడ్చివేత పేరిట అధికారులు భారీ మొత్తంలో అక్రమాలకు పాల్పడ్డారని ఆప్ రాష్ట్ర సంచాలక కార్యదర్శి మోహన్ దాసరి ఆరోపించారు. ఆయన సోమవారం ఇక్కడ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గుంతలు పూడ్చేందుకు రూ.7,300 కోట్లు ఖర్చు చేశామని గుత్తేదారులు ఇప్పటికే బిల్లులు దాఖలు చేశారు. మరమ్మతులు పూర్తయ్యాయని పాలికె ప్రకటించినా, నేటికీ పలు ప్రాంతాల్లో పనులు మొదలే కాలేదని, దీనిపై దర్యాప్తు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రహదారుల మరమ్మతులు అంటూ భారీగా నిధులు ఖర్చు చేసిందన్నారు. బ్రాండ్ బెంగళూరు పేరిట మరమ్మతులు పూర్తి చేశామని చెబుతున్నా, ఇప్పటివరకు పనులు పూర్తికాలేదన్నారు. ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే ఉన్న పెద్ద పెద్ద గుంతలు, ఛిద్రమైన రహదారుల చిత్రాలను ప్రదర్శించారు. ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించకపోతే తాము లోకాయుక్త, న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించారు. వర్షం కురిస్తే నగరంలోని పలు రహదారులు, అపార్ట్‌మెంట్ల ఆవరణలో నీరు చొరబడుతూనే ఉందని గుర్తుచేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉమేశ్ పిళ్లేగౌడ, అనిల్‌కుమార్ తదితరులున్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఆప్ నాయకులు

రాష్ట్రంలో అభివృద్ధి పనుల కొనసాగింపు

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే: అన్ని జిల్లాల్లో ప్రభుత్వం అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని మంత్రులు దినేశ్ గుండూరావు, డాక్టర్ ఎంసీ సుధాకర్ అన్నారు. చిక్కబళ్లాపుర జిల్లాలోని నందిని నాయనకనహళ్లిలో ఉన్నతీకరణ చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సోమవారం వారు ప్రారంభించి మాట్లాడారు. శిడ్లఘట్టలో హాస్టల్ నిర్మాణానికి రూ.2.5 కోట్లు, బాగేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రూ.80లక్షలు మంజూరు చేశామని చెప్పారు. చింతామణి తాలూకా మురుగమల్లలో మానసిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించామని చెప్పారు. నటుడు పునీత్ రాజ్‌కుమార్ పేరిట అమలవుతున్న హృదయ జ్యోతి పథకం కింద ఇప్పటి వరకు 75 మంది ప్రాణాలను కాపాడామని, 1200 మంది చికిత్స పొందారని వివరించారు. తమ ప్రభుత్వం చేపట్టిన పనులపై విపక్షాలు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దినేశ్ గుండూరావు

వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాల్లో ఎమ్మెల్యేలు ప్రదీప్ ఈశ్వర్, పుట్టస్వామిగౌడ, జిల్లాధికారి రవీంద్ర, అధికారులు జీటీ ప్రకాశ్ నిట్టాలి, చౌక్సే అశ్విన్, కేశవరెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ మహేశ్ కుమార్, డాక్టర్ మంజుళ తదితరులు పాల్గొన్నారు.

వన్యమృగాల సంరక్షణ వారోత్సవాలు



సైకిళ్లపై అటవీ అధికారులు, విద్యార్థుల అవగాహన ర్యాలీ

హోసూరు, న్యూస్‌టుడే: హోసూరులోని మత్తిగెరి రోడ్డులోని అటవీ శాఖ కార్యాలయ ఆవరణలో వన్యమృగాల సంరక్షణ వారోత్సవాలు ఐదు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం జరిగిన కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి కాత్యాయిని మాట్లాడుతూ వన్యప్రాణులకు ఎవరూ హాని కలిగించకూడదని, వాటి రక్షణ ప్రతిఒక్కరూ బాధ్యతగా భావించాలని అన్నారు. ఈ సందర్భంగా అటవీ శాఖ కార్యాలయ భవనంలో ఏనుగుల దంతాలు, ఇతర మృగాల అవశేషాలు, అస్థిపంజరాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అధికసంఖ్యలో తిలకించారు. అంతకుముందు డీఎఫ్‌ఓ కార్యాలయం నుంచి ద్విచక్రవానాలు, సైకిళ్లపై అవగాహన ర్యాలీ ప్రారంభమైంది. ఏడు కిమీమీటర్ల పొడవునా ముఖ్య వీధుల గుండా ర్యాలీ సాగి రామానాయక బొటానికల్ పార్కు చేరుకొంది. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు తంగమణి, శక్తివేలు, సిబ్బంది పాల్గొన్నారు.

సమాజ సేవకు ప్రాధాన్యం ఇవ్వాలి



ర్యాలీలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు

హోసూరు, న్యూస్‌టుడే: దేశంలో శాంతిభద్రతలు నెలకొన్నప్పుడే అభివృద్ధి ముందుకు సాగుతుందని, ప్రతి ఒక్కరూ సమాజ సేవకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆర్‌ఎస్‌ఎస్ కెలమంగలం యూనియన్ విభాగం అధ్యక్షుడు రవి అన్నారు. సోమవారం డెంకణీకోటలో దసరా ఉత్సవాలు పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఊరేగింపు, కవాతు చౌడేశ్వరి కల్యాణ మంటపం నుంచి ప్రారంభమై ప్రధాన వీధుల గుండా బస్టాండుకు చేరుకుంది. అక్కడ వెంకటరమణ స్వామి ఆలయ అర్చకులు జగన్నాథస్వామి నేతృత్వంలో జరిగిన బహిరంగ సభలో పుస్తకావిష్కరణ జరిగింది. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ దక్షిణ భారత నిర్వాహకుడు బాలాజీ, జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, సేలం మండల సహ కార్యదర్శి కనకరాజ్, కృష్ణగిరి, ధర్మపురి మండలాల అధ్యక్షుడు శివశంకర్, భాజపా జిల్లా అధ్యక్షుడు ఎం.నాగరాజ్, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు శకుంతల, వీహెచ్‌పీ సహకార్యదర్శి విష్ణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఊతంగరైలో గాంధీ జయంత్యుత్సవం



కృష్ణగిరి జిల్లాలోని ఊత్తంగరై(రి)లో సోమవారం గాంధీ జయంత్యుత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ గోపినాథ్ గాంధీ, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలుత కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు.

- న్యూస్‌టుడే, హోసూరు

రాజగోపాల్‌నగరలో ఎగ్జిబిషన్ ప్రారంభం

బెంగళూరు (మత్తికెరె) న్యూస్‌టుడే: దసరా సెలవుల్లో చిన్నారులు ఉల్లాసంగా గడపడానికి ఎగ్జిబిషన్ ఆటవిడుపుగా ఉంటుందని రాజగోపాల్‌నగర వార్డు అధ్యక్షుడు బి.జగదీశ్‌కుమార్ అన్నారు. ఇక్కడి రాజగోపాల్‌నగర మున్నిగంగప్ప మైదానంలో దసరా, దీపావళి పండగల సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు ఆరోగ్యంతో పాటు వినోదం అవసరమన్నారు. ఈ ప్రదర్శనలో 298 రకాల చేపలు, డ్రాగన్ రైలు, రోలంబస్ వాటర్ తదితరాలు ఆకట్టుకుంటాయన్నారు.

రోబోటిక్ శస్త్రచికిత్సలకు ఒప్పందం

బెంగళూరు (గ్రామీణం): 'రోబోటిక్ అసిస్టెడ్ సర్జరీ'లకు ఇంటూటివ్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు కృష్ణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్) ఒక ప్రకటనలో తెలిపింది. బెంగళూరులోని కిమ్స్-పీఈఎస్ శాఖలో డావిన్సీ రోబోటిక్-అసిస్టెడ్ సర్జరీల నిర్వహణకు వైద్యులకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టామని సంస్థ అధ్యక్షుడు డాక్టర్ బొల్లినేని భాస్కరరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, కేరళలోని కిమ్స్ శాఖల్లో రోబోటిక్ సర్జరీలకు అవసరమైన పరికరాలను ఇంటూటివ్ సంస్థ అందజేసిందన్నారు.

నగర పాలికె కార్యాలయంలో ఆంధ్ర అధికారులు



తుషార్‌గిరినాథ్‌తో మంగళగిరి, తాడేపల్లి నగరపాలికె కమిషనర్, అధికారులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరి, తాడేపల్లి నగరపాలికె కమిషనర్ ఎస్.కె. అలీం పాషా, ఉపకమిషనర్ ఎన్.అమరయ్య నేతృత్వంలోని అధికారుల బృందం సోమవారం కర్ణాటకలోని బృహత్ బెంగళూరు మహానగర పాలికె చీఫ్ కమిషనర్ తుషార్‌గిరినాథ్‌ను కలిసింది. పాలికె అమలు చేస్తున్న ఆర్థిక విధానాలు, ఆస్తి పన్ను వసూళ్లు, ఆదాయ వనరులు, చెత్త నిర్మూలన విధానాలు, పరిశుభ్రత, పరిసరాల స్వచ్ఛత తదితర వాటి గురించి అధికారులు తెలుసుకున్నారు. ఆయా పథకాలు, ఇతర అంశాలతో పాటు వాటి అమలు విధానాలపై ప్రత్యేక కమిషనర్ లక్ష్మీదేవి ఆంధ్రప్రదేశ్ అధికారుల బృందానికి వివరించారు.

విశ్రాంత ఉపకులపతి తిమ్మప్పకు సత్కారం

కర్ణాటక ప్రభుత్వ విశ్వవిద్యాలయాల విశ్రాంత ఉపకులపతుల వేదిక తరఫున అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినాచరణ ఘనంగా జరిగింది. 2024-25 ఏడాదికి బెంగళూరు విశ్వవిద్యాలయ విశ్రాంత ఉపకులపతి డాక్టర్ ఎం.ఎస్.తిమ్మప్పకు వారి స్వగృహంలో జీవమాన ప్రశస్తి అందించి సత్కరించినట్లు వేదిక సభ్యులు తెలిపారు. వేదిక అధ్యక్షుడు డా.చంద్రశేఖరశెట్టి తిమ్మప్పకు గౌరవ ప్రమాణపత్రాన్ని అందజేశారు. వేదిక ఉపాధ్యక్షుడు డాక్టర్ కె.నారాయణగౌడ, కార్యదర్శి డాక్టర్ హెచ్.మహేష్, సభ్యులు శివప్రకాష్ పాల్గొన్నారు.



- న్యూస్‌టుడే, బెంగళూరు (కెంగేరి)

సీనియర్స్ బిలియర్డ్స్‌లో విజేతగా భాస్కర్

కర్ణాటక బిలియర్డ్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర ర్యాంకింగ్ సీనియర్స్ పోటీలో బి.భాస్కర్ విజేతగా నిలిచాడు. సోమవారం జరిగిన ఫైనల్స్‌లో ప్రత్యర్థి ఎం.ఎల్.లక్షణ్‌పై 4-0తో గెలిచిన భాస్కర్ ట్రోఫీ అందుకున్నాడు. మూడో స్థానం కోసం జరిగిన పోటీలో డి.రాజ్ కుమార్ 2-1తో ఐహెచ్ మనదేవ్‌పై గెలుపొందాడు.

-న్యూస్‌టుడే, బెంగళూరు (క్రీడలు)



వాల్మీకి వర్గాల సమస్యలు పరిష్కరించండి

పావగడ, న్యూస్‌టుడే: వాల్మీకి సముదాయ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పలువురు వాల్మీకి నాయకులు అధికారులను నిలదీశారు. పట్టణంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు వరదరాజు అధ్యక్షతన సోమవారం జరిగిన వాల్మీకి జయంతి ముందస్తు సమాలోచన సమావేశంలో పలువురు వాల్మీకి నాయకులు పాల్గొని మాట్లాడారు. తుమకూరు రహదారిలో వాల్మీకి సముదాయ భవనం నిర్మించి, అభివృద్ధికి నిధులు మంజూరైనా పనులను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెళ్లకెర కూడలిలో లేదా తుమకూరు రహదారిలోని ఏదో ఒక కూడలిలో వీరమదకరి నాయక విగ్రహ ప్రతిష్ఠాపన జరిగేలా అధికారులు కృషి చేయాలన్నారు. బాపూజీ పాఠశాల కూడలిలో వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపనకు రూ.1.80 లక్షల వ్యయంతో పనులు ప్రారంభిస్తామని పురసభ ఆరోగ్య అధికారి షంషుద్దీన్ తెలిపారు. 17న ఉదయం 8 గంటలకు స్థానిక వాల్మీకి దేవాలయంలో పూజలనంతరం జయంతిని ఆచరించాల్సి ఉంటుందని తహసీల్దారు వరదరాజు తెలియజేశారు. కార్యక్రమంలో ఈఓ జానకిరామ్, పరిశిష్ట వర్గ కళ్యాణాధికారి యమున, సముదాయ నాయకుడు వైద్యుడు ఓంకారనాయక తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు, వైద్యుడు ఓంకారనాయక

హిందు మహాగణపతి నిమజ్జనం



విశ్వహిందు పరిషత్, భజరంగదళ కార్యకర్తల ఆధ్వర్యంలో పట్టణంలోని మధుగిరి ఊరువాకిలి సమీపంలో నాగల కట్టపై వినాయక చవిత నాడు ఏర్పాటు చేసిన హిందు మహాగణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి, ఆదివారం వేలాది మంది భక్తుల నడుమ నిమజ్జనం చేశారు. తొలుత ఊరేగింపు మధుగిరి ఊరువాకిలి నుంచి శిర రహదారి మీదుగా శ్రీనివాస సినిమా హాలు వరకు, అక్కడి నుంచి టోల్‌గేటు చేరుకుంది. తుమకూరు రహదారిలోని శ్రీకణివె లక్ష్మీనరసింహ ఆలయం వద్ద నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన బావిలో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.

- న్యూస్‌టుడే, పావగడ

టమాటా ధరలకు రెక్కలు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : గత వారం కిలో రూ.40 ఉన్న టమాటా ధరలు ఒక్కసారిగా రెట్టింపయ్యాయి. అకాల వర్షాలతో పలు ప్రాంతాల్లో పంట దెబ్బతినడం, ఉత్పాదన తగ్గుముఖం పట్టడం, డిమాండ్ ఎక్కువగా ఉండడంతో ధరలు పెరిగాయి. ఇదే పరిస్థితి కొనసాగితే విపణిలో టమాటా ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. కిలో ఉల్లి ధర రూ.70, వెల్లుల్లి రూ.500కు చేరుకుంది. దసరా పండగ సమయంలో వంట నూనెల ధరలూ 15-20 శాతం పెరిగాయి. పెరిగిన నిత్యావసరాలు, కూరగాయలు, పండ్లు, వంటనూనెల ధరలు విజయదశమికి వినియోగదారుని జేబుకు మరింత భారం కానున్నాయి.

సూపర్ డివిజన్ ఫుట్‌బాల్ పోటీలు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: బెంగళూరు జిల్లా ఫుట్‌బాల్ సంఘం (బీడీఎఫ్‌ఏ) ఆధ్వర్యంలో సోమవారం నుంచి ప్రారంభమైన ప్రతిష్ఠాత్మక సూపర్ డివిజన్ ఫుట్‌బాల్ పోటీలను ప్రముఖ ఆటగాళ్లు హెచ్‌ఏఎల్ మాజీ గోల్‌కీపర్ ఎం.బషీర్, సంతోష్‌ట్రోఫి కెప్టెన్ ప్రేమ్‌కుమార్ ప్రారంభించారు. హెచ్‌ఏఎల్, ఆర్మీ సర్వీస్ సెంటర్ తరపున బషీర్ 1982, 1983లో జరిగిన జాతీయ సబ్-జూనియర్ పోటీల్లో రాష్ట్ర జట్టులో సభ్యుడు. 1987 శాఫ్ గేమ్స్, 1988 సియోల్ ఆసియన్ గేమ్స్‌లో భారత జట్టు తరపున ఆడారు. అంతర్జాతీయ ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొన్న మాజీ గోల్‌కీపర్ ప్రేమ్‌కుమార్, భారత జట్టు ఆటగాడు. ఈ సందర్భంగా వారిద్దరిని సంఘం తరపున సన్మానించారు. కాగా సూపర్ డివిజన్ తొలిరోజు పోటీలో స్పోర్టింగ్ క్లబ్ బెంగళూరు 2-0 గోల్స్ తేడాతో బీయూఎఫ్‌సీ జట్టుపై గెలుపొందింది.

పంచాయతీరాజ్ ఉద్యోగుల నిరవధిక సమ్మె

తుమకూరు, న్యూస్‌టుడే: వివిధ డిమాండ్ల సాధనకు గ్రామీణ, పంచాయతీరాజ్ శాఖల ఉద్యోగులు, పీడీవోలు కలసికట్టుగా జిల్లాధికారి కార్యాలయం ముందు సోమవారం నిరవధిక సమ్మె ప్రారంభించారు. విషయం తెలుసుకొని అక్కడికి విచ్చేసిన తుమకూరు రూరల్ ఎమ్మెల్యే బి.సురేష్‌గౌడ వారికి మద్దతు తెలిపారు. ప్రభుత్వం వారి న్యాయ సమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండు చేశారు. తమ సమస్యలను ప్రభుత్వం తీర్చేవరకు సమ్మె విరమించబోమని పీడీవో అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజ్ స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు మంజునాథ్, క్లరికల్ విభాగం జిల్లా సంఘం అధ్యక్షుడు షాహిద్ అఫ్రిది తదితరులు పాల్గొన్నారు.

చిత్రదుర్గం: తాము అందిస్తున్న వివిధ రకాల సేవలను గుర్తించి అధిక వేతనాలు చెల్లించాలని, ఇతర న్యాయమైన డిమాండ్లను తీర్చాలని గ్రామ పంచాయతీ ఉద్యోగులు ఇక్కడి జడ్పీ కార్యాలయం ఆవరణలో సమ్మె చేపట్టారు. అనంతరం పట్టణ వీధుల్లో నిరసన ర్యాలీ నిర్వహించి జడ్పీ సిఈఓ సోమశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు.



తుమకూరు: జిల్లాధికారి కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలుపుతున్న పీడీవో తదితరులు

దసరా ఉత్సవంలో లలితా హోమం



తుమకూరులో దసరా ఉత్సవం నేపథ్యంలో నగరంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో ప్రతిష్ఠించిన స్కంద మాతాదేవి (కరగ) రూపంలోని చాముండేశ్వరి అమ్మవారిని హోంమంత్రి పరమేశ్వర్ దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన లలితా హోమంలో మంత్రి పుణ్యాహుతి సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే గౌరీశంకర్, జిల్లాధికారి శుభాకల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, తుమకూరు

పుట్టయ్య కప్ విజేత అగ్నిపుత్ర



బెంగళూరు ఫుట్‌బాల్ మైదానంలో పుట్టయ్య కప్ కోసం జరిగిన పోటీల్లో అగ్నిపుత్ర జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. ఫైనల్స్‌లో అగ్నిపుత్ర జట్టు 5-3 గోల్స్ (టైబ్రేకర్)తో ప్రత్యర్థి బెంగళూరు ఫుట్‌బాల్ క్లబ్ (బీఎఫ్‌సీ)పై విజయం సాధించింది. ముగింపు కార్యక్రమంలో ఉత్తమ గోల్‌కీపర్‌గా మిక్కీ డియాస్ (అగ్నిపుత్ర), బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్ శోహమ్ వర్షనేయ (బెంగళూరు ఫుట్‌బాల్), టాప్ స్కోరర్‌గా సైకోమ్‌బోరిష్ సింగ్ (కిక్ స్టార్ట్) వ్యక్తిగత ప్రశస్తులు అందుకున్నారు.

- న్యూస్‌టుడే, బెంగళూరు (క్రీడలు)

నగరంలో ఈనాడు

- ఉదయం 9 గంటలకు మల్లేశ్వరం సర్కిల్ మారమ్మ దేవస్థానంలో నవరాత్రి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు. ఉదయం 9 గంటలకు యలహంక చౌడేశ్వరీదేవి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు కొనసాగింపు.
- సాయంత్రం 6 గంటలకు నందిని లేఅవుట్‌లో శరన్నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు.
- ఉదయం 11.30 గంటలకు శేషాద్రి రోడ్డులోని స్వతంత్ర ఉద్యానవనంలో భారతీయ చిల్లర వ్యాపారుల సంఘం బహిరంగ సమావేశం.

- న్యూస్‌టుడే, బెంగళూరు (యశ్వంతపుర)

రజనీకాంత్ ఆరోగ్యం కోసం పూజలు

సూపర్‌స్టార్ రజనీకాంత్ ఆరోగ్యంగా ఉండాలంటూ వివిధ దేవస్థానాల్లో ఆయన అభిమానులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. నగరంలో అన్నదానం నిర్వహించారు. ఆయన నటించిన వేట్టియన్ చిత్రం 10న విడుదల అవుతుందని చెప్పారు. అభిమానులు ఏవీ మారిఅనంతన్, కృష్ణమూర్తి, రజిని వేలు, వైట్‌ఫీల్డ్ ముత్తు, డాక్టర్ జీహెచ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, బెంగళూరు (యశ్వంతపుర)



కరాటే మాస్టర్ సేవలు అభినందనీయం

బెంగళూరు (మత్తికెరె), న్యూస్‌టుడే: సమాజంలో అనేక మంది విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇచ్చి ఆత్మవిశ్వాసం కలిగించిన కరాటే మాస్టర్ రాఘవేంద్ర ప్రతాప్‌సింగ్ సేవలు అభినందనీయమని భాజపా మాజీ అధ్యక్షుడు రమేష్ అన్నారు. ఇక్కడి కేజీ హళ్లిలో కరాటేలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై ప్రతాప్‌సింగ్‌ను సత్కరించారు. సన్మాన గ్రహీత మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం ద్వారా మహిళలకు తమను తాము రక్షించుకునే ధైర్యం వస్తుందని, కుటుంబ సభ్యులు ప్రోత్సహించాలని కోరారు.



రాఘవేంద్ర ప్రతాప్‌సింగ్‌ను సత్కరిస్తున్న రమేష్, జ్ఞానసింగ్

పాకిస్థాన్‌కు సాయం.. నిందితుడి అరెస్టు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: దేశంలోకి అక్రమంగా ప్రవేశించే పాకిస్థాన్ పౌరులు బెంగళూరు నగరంలో నివసించేందుకు సహాయ సహకారాలు అందిస్తున్న ఉత్తరప్రదేశ్ నివాసి పర్వేజ్ అహ్మద్(55)ను జిగణి పోలీసులు అరెస్టు చేశారు. హిందువుల పేర్లతో నగరంలో నివసిస్తున్న ఐదుగురు పాకిస్థాన్ పౌరులను గత వారం పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. పాక్ పౌరులకు ఆధార్, ఓటరు కార్డులు, బ్యాంకు పాసు పుస్తకాలు, పాన్‌కార్డులను తయారుచేసి ఇస్తున్నాడనే ఆరోపణతో పర్వేజ్ అహ్మద్‌ను నగర పోలీసులు ముంబయిలో అరెస్టు చేసి నగరానికి తీసుకొచ్చారు. నిందితుడికి అంతర్జాతీయ మెహదీ ఫౌండేషన్‌తో సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. 15 మంది పాక్ ప్రజలు దేశంలో ప్రవేశించి మారుపేర్లతో వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్నట్లు దర్యాప్తులో తేలిందని పోలీసు అధికారులు తెలిపారు. వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

రూ.20 కోసం క్యాషియర్‌కు కత్తిపోట్లు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే: కేవలం రూ.20ల కోసం బార్ అండ్ రెస్టారెంట్ క్యాషియర్ రంజిత్‌పై ముగ్గురు దుండగులు దాడిచేసి కత్తితో పొడిచిన ఘటన ఆదివారం ఇక్కడ విద్యారణ్యపుర పోలీసు ఠాణా పరిధిలో జరిగింది. దాడికి పాల్పడిన చేతన్, కార్తిక్ అనే నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. మరొకరు పరారీలో ఉన్నట్లు గుర్తించారు. మద్యం తాగిన తర్వాత రూ.20 చెల్లింపుపై దుండగులు, క్యాషియర్ మధ్య వాగ్వాదం తలెత్తగా ఈ ఘటన జరిగింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: ఇళ్ల ముందు నిలిపి ఉన్న ద్విచక్రవాహనాలను దొంగిలిస్తున్నాడనే ఆరోపణపై జేజేనగర హళే గుడ్డదహళ్లి నివాసి ఉమ్మర్ ఫారూక్‌ను సిటీ మార్కెట్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి రూ.3 లక్షల విలువ చేసే ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. సిటీ మార్కెట్, కాటన్‌పేట, బ్యాటరాయనపుర, మైసూరు నగరంలోని విద్యారణ్యపుర పోలీసు ఠాణాల పరిధిలో నిందితుడు వాహనాల దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. కేసు దర్యాప్తులో ఉంది.

క్రైం కార్నర్

రూ.30 లక్షల బంగారు నగలు స్వాధీనం

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే: ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న నిందితుడు మంజునాథ్(38)ను సిటీ మార్కెట్ పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి చోరీ సొత్తు రూ.30 లక్షల విలువైన 475 గ్రాముల బంగారు నగలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

తపాలా పార్శిల్‌లో మత్తుపదార్థాలు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: భారతీయ తపాలా పార్శిళ్ల ద్వారా మాదకద్రవ్యాలను నిందితులు బెంగళూరు నగరానికి తెప్పించుకున్న గుట్టును సీసీబీ పోలీసులు రట్టు చేశారు. ఇక్కడ చామరాజపేటలోని విదేశీ తపాలా పార్శల్ విభాగంలో సీసీబీ పోలీసులు తనిఖీలు చేపట్టారు. వచ్చిన పార్శిళ్లను తీసుకునేందుకు నెలల తరబడి ఎవరూ రాలేదు. అనుమానంతో సీసీబీ పోలీసులు తనిఖీలు చేశారు. 626 పార్శిళ్లలో 100 గ్రాముల నుంచి అరకిలో వరకు మాదకద్రవ్యాలు ఉన్నట్లు గుర్తించారు. ఇంగ్లాండ్, థాయ్‌ల్యాండ్, నెదర్ల్యాండ్ తదితర దేశాల నుంచి అవి వచ్చినట్లు గుర్తించారు. వాటిపై ఉన్న చిరునామాల ఆధారంగా దర్యాప్తు చేపడితే ఎక్కడా అడ్రస్సులు దొరకలేదని తపాలా అధికారులు తెలిపారు. విదేశాల నుంచి ఎవరు పంపించారనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

బళ్ళారి
•బళ్ళారి •రాయచూరు

హుషారుగా దేహదారుఢ్య పోటీలు


శరీర సౌష్ఠవాన్ని ప్రదర్శిస్తున్న పోటీదారులు

శివమొగ్గ, న్యూస్‌టుడే : యువ దసరాలో భాగంగా శివమొగ్గ మహానగర పాలికె, జిల్లా దేహదారుఢ్య సంఘం ప్రతినిధులు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవన్‌లో ఆదివారం రాత్రి నిర్వహించిన పోటీలకు చక్కని స్పందన లభించింది. బెంగళూరు, చిక్కమగళూరు, హాసన, బెళగావి, మంగళూరు తదితర ప్రాంతాల నుంచి 220 మందికి పైగా పోటీదారులు వచ్చారు. వీరికి 55 నుంచి 90 కిలోల వరకు ఆరు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది పోటీలకు చక్కని స్పందన ఉందన్నారు. ఆయా విభాగాల్లో విజేతలకు ఆకర్షణీయమైన ట్రోఫీలు, బహుమతులను నిర్వాహక ప్రతినిధి యోగేశ్ ప్రదానం చేశారు.

భారీగా గంజాయి ధ్వంసం

బీదర్, న్యూస్‌టుడే : మహారాష్ట్ర-కర్ణాటక సరిహద్దు ప్రాంతం బసవ కల్యాణ తాలూకా ఉజళాంబ గ్రామంలో కంది చేను మధ్యలో అక్రమంగా సాగు చేసిన రూ.2 కోట్ల విలువైన గంజాయి మొక్కలను పోలీసులు సోమవారం నాశనం చేశారు. మహారాష్ట్రకు చెందిన రైతు బసవంత ఈ పొలాన్ని కౌలుకు తీసుకుని గంజాయి సాగు చేస్తున్నట్లు వచ్చిన సమాచారంతో పోలీసులు దాడి చేశారని ఎస్పీ ప్రదీప్ గుంటి తెలిపారు. ఆరడుగుల ఎత్తున గంజాయి మొక్కలు పెరిగాయని గుర్తించారు. పరారీలో ఉన్న నిందితుని కోసం బసవకల్యాణ గ్రామీణ ఠాణా పోలీసులు గాలింపు తీవ్రం చేశారు.


గంజాయి మొక్కలను నాశనం చేస్తున్న పోలీసులు


సమావేశంలో మాట్లాడుతున్న నితీశ్

వాల్మీకి జయంతి ఆచరణకు ఆదేశం

రాయచూరు, న్యూస్‌టుడే: మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా ఆచరించాలని జిల్లా పాలనాధికారి నితీశ్ అధికారులను ఆదేశించారు. 17న జయంతి నిర్వహణపై సోమవారం జిల్లా పాలనాధికారి సభా భవనంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నితీశ్ మాట్లాడుతూ ఆ రోజు ఉదయం వాల్మీకి కూడలి వద్ద విగ్రహానికి పూజలు చేసిన తర్వాత చిత్రపటంతో ఊరేగింపు ప్రారంభించాలని సూచించారు. బసవేశ్వర, అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ కూడళ్ల మీదుగా ఆశాపూర్ రహదారిలోని సముదాయ భవనం చేరుకోవాలన్నారు. వివిధ కళా బృందాల మధ్య ఊరేగింపు సాగాలన్నారు. వాల్మీకి జీవిత చరిత్రపై నిపుణుల ఉపన్యాసం ఏర్పాటు చేయాలని సూచించారు. వేదిక కార్యక్రమంలో ప్రోటోకాల్ పద్ధతి తప్పక పాటించాలన్నారు. విద్యాలయాలు, కార్యాలయాల్లో జయంతి జరిగేలా సూచనలు చేయాలని ఆయా శాఖల ముఖ్యులను కోరారు. జడ్పీ సీఈవో రాహుల్, నగరసభ కమిషనర్ గురు సిద్ధయ్య హిరేమఠ, తహసీల్దార్ సురేశ్ వర్మ, ఆహార పౌర సరఫరా శాఖ నిర్దేశకుడు కృష్ణ, వాల్మీకి నాయక్ సామాజిక వర్గం ప్రముఖులు రఘువీర నాయక్, వెంకటేష్, అయ్యప్ప తదితరులు హాజరయ్యారు.

మదుపుదారులకు మార్గదర్శనం!

ఈనాడు, బెంగళూరు : కన్నడనాట 24 సంవత్సరాల కిందట గనుల నగరి బళ్లారిలో ప్రారంభమైన 'మార్గదర్శి' త్వరలో అరుదైన మైలురాయిని అందుకోనుంది. కన్నడనాట చిట్‌ఫండ్ సంస్థలు ఎన్నున్నా రామోజీ సమూహ సంస్థలపై కన్నడిగులు విశ్వాసాన్ని చాటారు. ఈ 24 ఏళ్లలో అక్షరాలా 24 శాఖలను స్థాపించిన మార్గదర్శి నవంబరులో 25వ శాఖ వైపు అడుగులు వేస్తోంది. కెంగేరీలో 25వ శాఖ, జేపీ నగరలో 26, చిత్రదుర్గలో 27వ శాఖతో పాటు ఇదే ఏడాది తమిళనాడులోని హోసూరులోనూ మరో శాఖను స్థాపించేందుకు సన్నాహకాలు చేస్తున్నట్లు సంస్థ రాష్ట్ర సంచాలకులు పి.లక్ష్మణరావు 'ఈనాడు'కు వివరించారు. చిక్కబళ్లాపురలో సోమవారం 24వ శాఖ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సంస్థ ఎండీ శైలజాకిరణ్ ఇవే లక్ష్యాలతో ముందడుగు వేస్తున్నట్లు వివరించారు.


ఈటీవీతో మాట్లాడుతున్న మార్గదర్శి ఎండీ శైలజాకిరణ్



ప్రారంభిస్తున్న మార్గదర్శి ఎండీ శైలజాకిరణ్


పాల్గొన్న ఉద్యోగులు, మదుపరులు, వినియోగదారులు

సంస్థపై కర్ణాటక చందాదారులు పెంచుకున్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని ప్రకటించారు.

● బళ్లారిలో మొదలైన తొలి మార్గదర్శి శాఖ ఆ ఏడాది రూ.30 కోట్ల నుంచి రూ.40 కోట్ల వార్షిక వ్యాపారాన్ని నమోదు చేసింది. ఆ సమయంలో బళ్లారిలో వెయ్యి మందితో మొదలైన తొలి శాఖ ప్రస్తుతం రూ.25 వేల కోట్ల వ్యాపార గణాంకాలు నమోదు చేసింది. ప్రస్తుతం 50 వేల మంది కర్ణాటక చందాదారులుండగా వీరి సంఖ్యను లక్షకు చేర్చాలన్న సంకల్పంతో సంస్థ యాజమాన్యం, సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. కేవలం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సరిహద్దులే కాకుండా కరావళి, కిత్తూరు, కల్యాణ కర్ణాటక, మధ్య కర్ణాటకల్లోనూ మార్గదర్శి చందాదారుల విశ్వాసాన్ని గణనీయంగా చూరగొంటున్నట్లు లక్ష్మణరావు వివరించారు. ప్రస్తుతం అన్ని శాఖల్లో 700 మంది ప్రత్యక్ష, 250 మంది పరోక్ష ఉద్యోగులు ఈ సంస్థకు నిబద్ధతో కూడిన సేవలను అందిస్తున్నారని తెలిపారు. స్థానికంగా ఉన్న చిట్ సంస్థలతో పోటీని ఎదుర్కొనేందుకు చందాదారులకు పారదర్శకమైన సేవలనే కొలమానంగా అందించాలనే భావిస్తున్నట్లు సంస్థ జయనగర చీఫ్ మేనేజర్ శివకుమార్, బసవేశ్వనగర మేనేజర్ గోవిందరావు వెల్లడించారు. కరోనా వంటి మహమ్మారి వెంటాడినా, గత ప్రభుత్వాలు చట్టాల పేరిట బురద జల్లే ప్రయత్నాలు చేసినా మార్గదర్శిపై చందాదారుల విశ్వాసం చెక్కుచెదరలేదనేందుకు శాఖల విస్తరణ, వ్యాపార ప్రగతే సాక్ష్యమని కర్ణాటక మార్గదర్శి బాధ్యులు వెల్లడించారు.

ఆర్థిక సంఘం నిధుల మళ్లింపు తగదు


సీఈవోకు మహిళా సభ్యుల వినతిపత్రం

రాయచూరు, న్యూస్‌టుడే: సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించకుండానే అధికారులు 15వ ఆర్థిక సంఘం నిధులను ఏజెన్సీలకు విడుదల చేశారని రాయచూరు తాలూకా జాగీర్ వెంకటాపూరు గ్రామపంచాయతీ మహిళా సభ్యులు జడ్పీ సీఈవో రాహుల్‌కు ఫిర్యాదు చేశారు. ఈమేరకు సోమవారం ఆయనను సీఈవో కార్యాలయంలో కలసి వినతిపత్రం అందజేశారు. నిబంధనల మేరకు సమావేశం జరిపి కార్యచరణ ప్రణాళికకు అందరి ఆమోదం పొందాలని కోరారు. నిధులను దుర్వినియోగం చేసేందుకే సభ్యుల అంగీకారాన్ని తీసుకోలేదన్న సందేహాన్ని వ్యక్తం చేశారు. నియమాల ఉల్లంఘన జరిగినందున బిల్లులు చెల్లించవద్దని పీడీవోకు సూచించాలని కోరారు. ఆమోదానికి అందరి అభిప్రాయాలు తీసుకోవాలని, ప్రతి నెలా సమావేశం నిర్వహించాలన్న ప్రభుత్వ నిబంధనను పాటించేలా ఆదేశించాలని విన్నవించారు.

10న ఉద్యోగ మేళా

రాయచూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని రూడ్స్ ఎంఎస్‌డబ్ల్యూ కళాశాలలో 10న ఉద్యోగ మేళా ఉంటుందని ఉపాధి కల్పనా కేంద్రం, పరిశ్రమల శిక్షణా కార్యాలయ అధికారులు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆరోజు ఉదయం 10 గంటలకు మేళా ప్రారంభమవుతుంది. వివిధ కంపెనీలు పాల్గొంటాయి. ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నేరు నియామకాలు జరుగుతాయి. పది, పీయూసీ, డిగ్రీ చదివి 18-32 ఏళ్లలోపున్న యువత హాజరుకావాలి. విద్యార్హత దాఖలాలు, ఆధార్ కార్డు నకలుపత్రాలు, భావచిత్రాలను అభ్యర్థులు తీసుకొని రావాలని అందులో పేర్కొన్నారు.


వెంకటేశ్వర పైక్యాంపులో అమ్మవారికి కరెన్సీ నోట్ల మాలలతో అలంకారం


గాంధీనగర్ శివ పంచాయతన క్షేత్రంలో లలితా త్రిపుర సుందరి


వెంకటగిరి క్యాంపులో స్కంద మాతగా గాయత్రీ దేవి


మాన్వి: శ్రీచండీదేవి అలంకరణలో అమ్మవారు

తెలుగు క్యాంపుల్లో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు శివారున గల వెంకటేశ్వర పైక్యాంపు వాసవీమాత ఆలయంలో అమ్మవారిని ధనలక్ష్మిగా అలంకరించారు. కొత్త కరెన్సీ నోట్లను మాలలుగా చేసి అమ్మవారి మెళ్లో ధరించారు. వెంకటగిరిక్యాంపులోని సిద్ధాశ్రమంలోని గాయత్రీ దేవిని స్కంద మాతగా అలంకరించారు.

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు

మాన్వి,న్యూస్‌టుడే: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారు శ్రీచండీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. మాన్వి, సిరివార తాలూకాల్లోని క్యాంపుల్లో దేవాలయాల్లో అమ్మవారి విగ్రహాలు, ఉత్సవ విగ్రహాలకు విశేష అలంకరణలు చేశారు. ఆలయాల అర్చకుల సాన్నిధ్యంలో మహిళా భక్తులు కుంకుమ పూజ చేసుకున్నారు.

శక్తిమాత.. అభయ ప్రదాత


నిజలింగప్ప కాలనీలో అన్నపూర్ణేశ్వరిగా


శోభాయమానంగా ముత్యాలమ్మ

రాయచూరు, న్యూస్‌టుడే: దసరా నవరాత్రి ఉత్సవాల శోభతో లోక మాత దేదీప్యమానంగా వెలిగిపోయారు. భక్తుల నిత్య పూజలు, అర్చనలు, జేజేలు అందుకుంటూ దీవిస్తున్నారు. వేడుకల్లో ఐదో రోజైన సోమవారం శక్తి మాత ఆలయాలు కిక్కిరిశాయి. దేవతా మూర్తులకు చేస్తున్న అలంకారాలు భక్తులకు నేత్రపర్వంగా ఉంది. స్థానిక బెస్తవారిపేట ఉప్పారవాడిలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వర దేవస్థానంలో ఆదివారం రాత్రి వేంకటాచలపతి కామధేను, కల్పవృక్షంపై పుర వీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనం ఇచ్చాడు. ఆలయంలో భక్తులు పొర్లుదండాలు పెట్టారు. స్వరశ్రీ సంగీతా విద్యా సంస్థ విద్యార్థులు హరినామ సంకీర్తనను మధురంగా ఆలపించారు. నిజలింగప్ప కాలనీ మిలీనియం ఉద్యానవనంలోని భ్రమరాంబ అన్నపూర్ణేశ్వరీగా దర్శనం ఇచ్చారు. గూడ్ షెడ్ ప్రాంతంలో వెలసిన ముత్యాలమ్మను సుందరంగా అలంకరించారు. రాయచూరు తాలూకా మమదాపూరులోని మారికాంబదేవి గుడిలో ఉత్సవాలు వైభోపేతంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న అమరేగౌడ మల్లాపూరు, సల్లావుద్దీన్, వీరేశ్ తెరదాళ, బసవరాజకు రాయచూరు గ్రామీణ ఎమ్మెల్యే బసవనగౌడ దద్దల్ సేవా పురస్కారాలు ప్రదానం చేశారు.


రాయచూరు: కామధేను, కల్పవృక్షం అవతారంలో దేవదేవుడు


సేవా పురస్కారాలు స్వీకరించిన సాధకులు


సతీశ్ జార్ఖిహొళికి వినతిపత్రం సమర్పిస్తున్న విజయేంద్ర, ఇతర నాయకులు

సతీశ్‌తో విజయేంద్ర చర్చలు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : శికారిపుర నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలని కోరుతూ ప్రజాపనుల శాఖ మంత్రి సతీశ్ జార్ఖిహొళితో భాజపా అధ్యక్షుడు విజయేంద్ర సోమవారం ప్రత్యేకంగా సమావేశమై ప్రతిపాదించారు. నియోజకవర్గం నుంచి వచ్చిన నాయకులతో శివానంద కూడలి సమీపంలోని సతీశ్ అధికారిక నివాసానికి వెళ్లారు. శికారిపుర సమీపంలోని కుట్రళ్లి వద్ద రాష్ట్ర రహదారిపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్‌గేటును తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తనను కలుసుకున్న విలేకరులతో విజయేంద్ర మాట్లాడారు. మంత్రితో తాము రాజకీయాలకు సంబంధించిన చర్చలు జరపలేదన్నారు. అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, నిధులు విడుదల చేయాలని మంత్రికి వినతిపత్రాన్ని అందించేందుకు మాత్రమే కలిశామని వివరించారు. ముడా అక్రమాలకు సంబంధించి సిద్ధరామయ్య ఏ సమయంలోనైనా పదవికి రాజీనామా చేస్తారని జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి మార్పు నేపథ్యంలోనే పలువురు నేతలు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలుస్తున్నట్లు తెలిపారు.

రాచనగరి.. విహారానికి అంబారీ!

మైసూరు, న్యూస్‌టుడే : విఖ్యాత దసరా ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో పర్యాటకులు తరలి వస్తున్నారు. రాచనగరిలోని ప్రతి వీధిలోనూ పండగ వాతావరణం కనిపిస్తోంది. వేడుకల్లో భాగంగా ప్యాలెస్ ఆవరణలో యోగాసనాలను వేసేందుకు నాలుగు వేల మంది ఔత్సాహికులు ముందుకు వచ్చారు. యోగాసనాలతో మానవహారం, ప్రజాస్వామ్యం కోసం యోగ.. పేరిట సోమవారం ఉదయం ఆరు గంటలకు ఓ కార్యక్రమం ప్రారంభమైంది. యోగా అధికారేతర ఉపసమితి అధ్యక్షుడు ఎం.మహేశ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. యోగా గుచ్ఛ ప్రదర్శన, నృత్యం అందరినీ ఆకట్టుకున్నాయి. యువ దసరా కార్యక్రమంలో శ్రేయా ఘోషాల్ ఆదివారం రాత్రి ఇచ్చిన ప్రదర్శన యువతను ఆకట్టుకుంది. ఆమెతో పాటు వాసుకి వైభవ్, మాన్వితా హరీశ్ పాల్గొన్నారు. ఇళయ రాజా, ఆయనతో వచ్చిన కళాకారుల బృందం కన్నడ పాటలతో ప్రేక్షకులను సోమవారం రాత్రి అలరించారు. ఇళయరాజా కన్నడలో మాట్లాడి కన్నడాభిమానుల ప్రశంసలు అందుకున్నారు. యువ దసరాను నిర్మాత అశ్విని పునీత్‌రాజ్ కుమార్ ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఆ సమయంలో డ్రోన్లు, లేజర్ లైట్ల ప్రదర్శన అందరినీ ఔరా అనిపించింది. ఆకాశంలోకి డ్రోన్లు పంపించి వాటి వెలుగులో వివిధ ఆకారాలను సృష్టించారు. వాటిని ప్రేక్షకులు తమ చరవాణుల్లో బంధించుకున్నారు. చాముండేశ్వరి విద్యుత్తు సరఫరా కార్పొరేషన్, బ్యాట్ ల్యాబ్ డైనమిక్స్ సంస్థలు మొదటిసారిగా డ్రోన్ల ప్రదర్శనను మైసూరులో నిర్వహించాయి. మంత్రి మహదేవప్ప ఈ ఉత్సవాలను ప్రారంభించారు. ప్రదర్శనకు 1500కు పైగా డ్రోన్లను వినియోగించారు. వీటి ప్రదర్శనకు ముందే గాయకుడు రాజేశ్ కృష్ణన్, ఇతర కళాకారుల కచేరికి ప్రేక్షకుల నుంచి చక్కని స్పందన లభించింది. సోమవారం ఈ డ్రోన్ల ప్రదర్శన కొనసాగింది. మరో సారి 11, 12వ తేదీల్లోనూ ఇలానే ఆకాశ అద్భుతాన్ని సృష్టిస్తామని సంబంధిత అధికారి మునిగోపాలరాజు తెలిపారు. మైసూరు శివారు ప్రాంతం ఉత్తనహళ్లి సమీపంలోని త్రిపుర సుందరి జ్వాలాముఖి దేవాలయం సమీప మైదానంలో శుక్రవారం వరకు యువ దసరా వేడుకలు కొనసాగనున్నాయి. జీకే మైదానంలో నిర్వహించిన మహిళా దసరాలో యువతులు, మహిళలు, రూపదర్శులు ఫ్యాషన్ షోలో పాల్గొన్నారు. ర్యాంపుపై క్యాట్ వాక్ చేసి ఆకట్టుకున్నారు. మహిళా కళాశాలలకు చెందిన విద్యార్థినులు ఎక్కువ మంది కదలివచ్చారు. ఆహార మేళాలో భాగంగా ఆదివాసీలు ఏర్పాటు చేసిన స్టాల్‌కు జనం పోటెత్తారు.


వర్షం నీటిలో మైసూరు ప్యాలెస్ ప్రతిబింబం


రాజమందిరం ముంగిట యోగా సాధనలో మమేకమైన ఔత్సాహికులు


డ్రోన్ల వెలుగు.. గర్జిస్తున్న సింహం

యుద్ధంతో ఆర్థిక మాంద్యం



ప్రదర్శన నిర్వహిస్తున్న ఎస్‌యూసీఐ కార్యకర్తలు

రాయచూరు, న్యూస్‌టుడే: పాలస్తీనా, లెబనాన్‌లపై ఇజ్రాయెల్ యుద్ధం ఆపాలంటూ ఎస్‌యూసీఐ కార్యకర్తలు సోమవారం జిల్లా పాలనాధికారి కార్యాలయం ముఖద్వారం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా సభ్యుడు ఎన్.ఎస్. వీరేశ్ మాట్లాడుతూ యుద్ధం పశ్చిమాసియాకు విస్తరించరాదన్న లక్ష్యంతో కమ్యూనిస్టులు, క్రాంతికారి సంఘటనల పిలుపు మేరకు ఆందోళనలు చేపట్టినట్లు చెప్పారు. సామ్రాజ్య విస్తరణ కాంక్షతో అమెరికా ఇస్తున్న మద్దతుతోనే ఇజ్రాయెల్ ఏడాదిగా దారుణాలకు ఒడిగడుతోందని ఆరోపించారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులు, సాధారణ పౌరుల నివాసాలపై బాంబులు, క్షిపణులతో దాడిచేసి 40 వేలమందిని బలి తీసుకుందని ఆరోపించారు. ఐక్యరాజ్య సమితి సూచనలను ఖాతారు చేయకపోవడం, మూడు దేశాలను నామరూపాలు లేకుండా చేస్తామని ఆ దేశ నేత నెతాన్యూహ ప్రకటించడంపై ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయన్నారు. యుద్ధ ప్రభావంతో షేర్ మార్కెట్ పతనమవుతోందని, ఇలాగే కొనసాగితే అన్ని దేశాలు ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కోక తప్పదన్నారు. భారత్ 1948 నుంచి పాలస్తీనాకు మద్దతు ఇస్తున్నందున మోదీ ప్రభుత్వమూ అదే విధానాన్ని కొనసాగించాలని ఒత్తిడి తెచ్చారు. పార్టీ నాయకులు చెన్నబసవ జానేకల్, అణ్ణప్ప, మల్లనగౌడ, హయ్యాళప్ప, వినోదకుమార్, సరోజా, వీరేశ్‌బాబు, వీరభద్రయ్య స్వామి, మహేంద్రసింగ్ పాల్గొన్నారు.

సమస్యలపై ఆందోళన బాట


ధర్నాలో పాల్గొన్న ఉద్యోగులు

రాయచూరు, న్యూస్‌టుడే: 'గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి (పీడీవో) ఉద్యోగానికి గెజిటెడ్ గ్రూప్ బీ శ్రేణి హోదా కల్పించాలి. ఒకే చోట ఏడేళ్లు సేవలందించిన వారిని ఇతర తాలూకాలకు బదిలీ చేయాలన్న నియమాన్ని వెనక్కి తీసుకోవాలి. సీనియార్టీ జాబితా ప్రకటించాలి. సమస్యల పరిష్కార గ్రామ ప్రాధికార బలోపేతానికి నిపుణుల సమితిని నియమించాలని' గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఉద్యోగులు, పంచాయతీ సభ్యులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు అణ్ణారావు నాయకత్వంలో సోమవారం టిప్పు సుల్తాన్ ఉద్యానవనంలో నిరవధిక ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల్లోని ఐదు విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు పంచాయతీరాజ్ శాఖ వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌలభ్యాన్ని వర్తింప చేయాలని, ఆరోగ్య బీమా మొత్తాన్ని రూ.5 లక్షలకు పెంచాలని కోరారు. పన్నుల వసూలుదారులు, క్లర్క్, డేటా ఆపరేటర్లను గ్రేడ్ 2 కార్యదర్శిగా, ఎస్‌డీఏ ఉద్యోగిగా నియమించుకునే సమయంలో నేరుగా నియామకం పదం బదులు పదోన్నతి అని చేర్చాలన్నారు. పంచాయతీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులను ప్రొటోకాల్‌లో చేర్చాలని, ప్రభుత్వ కార్యక్రమాల ఆహ్వాన పత్రికల్లో, శిలా ఫలకాల్లో వారి పేర్లను చేర్చాలని డిమాండ్ చేశారు.


స్త్రీశక్తి భవన్‌లో ఉత్సాహంగా జరిగిన మహిళల కుర్చీలాట

మహిళలు శక్తియుక్తులను పెంచుకోవాలి

సింధనూరు, న్యూస్‌టుడే: ఎక్కడ స్త్రీని పూజిస్తారో ఆ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని, నారీ శక్తి మహత్తరమైందని రాష్ట్ర అక్కమహాదేవి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ.బీకే.తులసీమాల పేర్కొన్నారు. సింధనూరు ఆర్జీఎం మైదానంలో సోమవారం రాత్రి ఏర్పాటైన 'సింధనూరు మహిళా దసరా' కార్యక్రమాన్ని ప్రారంభించి ఆమె మాట్లాడారు. మహిళల్లో అనేక రకాలవారు ఉన్నారు..గ్రామీణులు ఓ రకంగా, పట్టణవాసులు మరో రకంగా ఉంటారు అని వివరించారు. గ్రామీణ మహిళల్లో ప్రభుత్వాలు చైతన్యం తేవలసిన అవసరం ఉందని గుర్తుచేశారు. వారి వెనుకబాటుకు ఎటువంటి లోటుపాట్లు ఉన్నాయో కనుగొని కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పట్టణవాసులతో సరిసమానంగా వారిలో ఎదుగుదలకు కౌసల్య అభివృద్ధి చేపట్టాలని కోరారు. విద్యలో మహిళలు పురుషులతో పోటీపడి బాగానే రాణిస్తున్నా..తదుపరి వివిధ రంగాల్లో ఎదుగుదలకు ముందడుగు వేయలేక పోతున్నారు. వారిలో మరింత సామర్థ్యం పెరగాలని సూచించారు. కార్యక్రమంలో రాయచూరు విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యురాలు డా.మీనాక్షి ఖండీమఠ, మునిరాబాద్-మహబూబ్‌నగర్ రైల్వే ప్రత్యేక అధికారి శృతి తదితరులు మాట్లాడారు. ఉదయం సిరిధాన్యాల వినియోగంపై ప్రజల్లో జాగృతి కోసం నగరసభ నుంచి ఏపీఎంసీ వరకూ మారథాన్ జరగ్గా వివిధ పార్టీల నాయకులు, వైద్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.


సింధనూరు మహిళా దసరా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రొ.బీకే.తులసీమాల

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

07-10-2024 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1632.00	1616.54
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	14,639	3270
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	14,399	9,523
నీటి నిల్వ (టి.ఎం.సి)	101.773	52.167
గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు)	వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు	

లబ్ధిదారులుగా అర్హులే ఎంపిక

రాయచూరు, న్యూస్‌టుడే: దళితుల, గిరిజనుల సంక్షేమానికి విడుదల చేస్తున్న నిధులను వంద శాతం ఖర్చు చేసి అభివృద్ధి చేయాలని జడ్పీ సీఈవో రాహుల్ తుకారం పాండ్యే అధికారులకు సూచించారు. ఆయన సోమవారం జలనిర్మల సభా భవనంలో ఎస్‌సీపీ, టీఎస్పీ పనుల ప్రగతిని సమీక్షించి మాట్లాడారు. దళిత, గిరిజన వర్గాల ఆర్థిక స్థితి మెరుగుపడేందుకు, నివాస ప్రాంతాల్లో మౌలిక వసతులను కల్పించే ఉద్దేశంతోనే ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అర్హులనే పథకాలకు లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉప నిర్దేశకుడు చిదానంద, ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ శంకరగౌడ, యువజన, క్రీడా శాఖ సహాయ నిర్దేశకుడు వీరేశ్ నాయక్ పాల్గొన్నారు.

శివమూర్తిస్వామికి ఊరట

చిత్రదుర్గం : బాలికలపై లైంగిక దాడుల ఆరోపణలకు గురై, రెండు ప్రత్యేక పోక్సో కేసుల్లో కటకటాలపాలైన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు డాక్టర్ శివమూర్తి స్వామి 26 నెలల అనంతరం కారాగారం నుంచి వెలుపలికి రావడానికి బెయిల్ లభించింది. చిత్రదుర్గం జిల్లా రెండో అదనపు సెషన్స్ కోర్టు షరతులతో కూడిన జామీను సోమవారం మంజూరు చేయడం ప్రస్తావనార్హం. కేసుల వివరాలు.. ఇద్దరు బాలికలపై ఆయన లైంగిక దాడికి దిగారనేది అభియోగం. 2022- ఆగస్టు 26న మైసూరు నజరాబాదు పోలీసు ఠాణా పోక్సో కేసు నమోదు చేసిన ఐదు రోజులకు ఆయనను చిత్రదుర్గం రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. రాష్ట్ర హైకోర్టు 2024 ఏప్రిల్‌లో షరతులతో జామీను మంజూరు చేసినా.. సుప్రీంకోర్టు స్పందనతో ఆయన మరో సారి కటకటాల వెనక్కి వెళ్లక తప్పలేదు. కేసు విచారణ ప్రారంభమైన క్రమంలో కోర్టు కొన్ని నిబంధనలతో సోమవారం మరోసారి జామీను అవకాశం కల్పించింది. ప్రముఖ మఠం బాధ్యుడు, ఆధ్యాత్మికవేత్త డాక్టర్ బసవప్రభు స్వామి తదితరులు శివమూర్తికి స్వాగతం పలికారు.


కారాగారం నుంచి వెలుపలికి వస్తున్న డాక్టర్ శివమూర్తిస్వామి

(c) eenadu